తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 | సంచిక 356 | హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి | గురువారం 12-06-2025 | పేజీలు : 12 | వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







# కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబం

## నేనున్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీని కాంగ్రెస్‌లోకి రానివ్వ

- దుష్మన్ పరివారానికి కాంగ్రెసలో జాగా లేదు - వారిది సెల్ఫ్ క్రియేషన్.. కవితది ఫ్యామిలీ డ్రామా
- ఇప్పుడు ఆమె కూడా దయ్యంగా మారిపోయారా? - మోదీ చదివిన బడిలోనే నేనూ చదివా
- మంత్రులకు పనిభారం ఎక్కువైతే తగ్గిస్తా - రాహుల్‌ది, నాది 'రేర్' కాంబినేషన్ - 2 రోజుల్లో 'కాళేశ్వరం'పై ప్రజలకు వివరిస్తా
- తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు - మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 11:** "నేను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ది తెలంగాణ ద్రోహుల కుటుంబమన్నారు. కేసీఆర్ కుటుంబానిది సెల్ఫ్ క్రియేషన్ అని, కవితది ఫ్యామిలీ డ్రామా అని ఆరోపించారు. ప్రజల్లో బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబంపై చర్చ లేకపోతే అందరి దృష్టిని తమవైపు తిప్పుకొనేందుకు ఆ కుటుంబం సెల్ఫ్ క్రియేషన్ చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే కవిత ఫ్యామిలీ డ్రామాకు తెరలేపారని చెప్పారు. "అసెంబ్లీ రౌడీ సినిమాలో బాషా క్యారెక్టర్‌ను చూస్తే కేసీఆర్ కుటుంబంలోని పాత్రలు అర్థమవుతాయి. బాషాలా కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ సమయానికి తగిన పాత్రలు పోషిస్తున్నారు. అమాయకుడిని టార్గెట్ చేసి తమలో తాము కొట్టుకుంటున్నట్లు నటిస్తుంటారు. అలాగే ప్రజల్ని అమాయకులుగా భావించి ఈ కుటుంబం తమలో తాము గొడవ పెట్టుకున్నట్లు నటిస్తోంది. అందరూ కలిసి కాళేశ్వరం కమిషన్ దగ్గరకు పోయి ఆందోళన చేయడం చూస్తుంటేనే అదో డ్రామా అని అర్థమైపోతుంది. ఇంత కాలం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత.. ఈ రోజు వాళ్లతో కలిసి కనిపించింది. అంటే కవిత కూడా దెయ్యంగా మారిపోయారా? ఆమే సమాధానం చెప్పాలి. నాకు ముందే తెలుసు కాబట్టి.. కేసీఆర్ కుటుంబమే కొరివి దెయ్యాలని చెప్పాను. అందుకే నేను ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కుటుంబానికి చోటు లేదు. తెలంగాణకు కేసీఆర్, ఆయన కుటుంబం దుష్మణ్. అలాంటి దుష్మణ్ పరివారానికి కాంగ్రెస్ పార్టీలో జాగా లేదు" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్ని వందల సార్లయినా ఢిల్లీకి వస్తానన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నప్పుడు ఇక్కడికి రాకపోతే ఇంకెక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌంసకు ఎందుకు వెళుతున్నారని నిలదీశారు. ఏబీవీపీ నుంచి తాను డ్రాపౌట్ విద్యార్థిని కాదని, ఎలివేట్ విద్యార్థినని చెప్పారు. 'మోదీ బడిలో నేను చదవలేదు. మోదీ చదివిన బడిలోనే నేనూ చదివాను' అని రేవంత్ తెలిపారు. మంత్రివర్గంలో ఎవరికైనా పనిభారం ఎక్కువనిపిస్తే తగ్గిస్తానన్నారు. హైదరాబాద్ వెళ్లిన తర్వాత సమీక్ష నిర్వహిస్తానని, అవసరమైతే మార్పులు చేస్తామని చెప్పారు. కొత్త మంత్రులకు తన దగ్గర ఉన్న శాఖలే కేటాయిస్తానన్నారు. కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేస్తామని, కేంద్రం చట్టం చేయకుంటే కాంగ్రెస్ పార్టీ సీట్ల కేటాయింపులోనైనా రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ కార్యదర్శుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తున్నామని, 29 ప్రభుత్వ శాఖల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులను నియమించామని తెలిపారు. బీఆర్ఎసపై ఏనాడూ కక్ష పూరిత రాజకీయాలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీతో తనది రేర్ కాంబినేషన్ అన్నారు. రేర్ అంటే 'రాహుల్-రేవంత్' అని అభివర్ణించారు. కుల గణన అమలు గురించి వివరించేందుకే ఢిల్లీ వచ్చానన్నారు. కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ కుల గణన తీరు తెన్నులను వివరించానని తెలిపారు.

**కుల గణన సర్వే 97 శాతం పూర్తి..**

కుల గణన సర్వేను 97 శాతం పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కుల గణన సర్వేలో తన ఇంటికి ఎవరూ రాలేదన్న కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధుల ఇళ్లలో కుల గణన సర్వే ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు తానే స్వయంగా సూచించానని తెలిపారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే 60 రోజులు



నిర్వహించామని, అప్పటికీ ఎవరైనా మిగిలితే ప్రత్యేకంగా నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నంబర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఇంటింటి సర్వేలోనే 96 శాతం పూర్తయిందని, ప్రత్యేక కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా ఒకశాతం నమోదు చేసుకున్నారని, మొత్తం 97 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. నిజంగా కిషన్‌రెడ్డికి తన వివరాలు నమోదు చేసుకోవాలని ఉంటే, టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసినా సరిపోయేదని చెప్పారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణలు అమలు చేశామన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో 8 మంది రెడ్లు, నలుగురు వెలమ, ఒక కమ్మ, ఒక ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చోట్లు కల్పించారని.. దాదాపు 40 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఒక్కో పదవి ఇచ్చారని విమర్శించారు. తాము మాత్రం ఎస్సీల్లో నలుగురికి మంత్రి పదవులు, స్పీకర్ పదవి ఇచ్చామని చెప్పారు.

## వివేక్‌కు గనులు, ఉపాధి కల్పన

- అడ్లూరికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం
- వాకిటికి పశుసంవర్ధకం, యువజన, క్రీడలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు లేవు



**హైదరాబాద్, జూన్ 11:** ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలు ఖరారయ్యాయి. గడ్డం వివేక్ వెంకటస్వామికి గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశు సంవర్ధకంతో పాటు.. యువజన, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమంతో పాటు.. ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలను కేటాయించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ప్రభుత్వం జీవో-131ని విడుదల చేసింది. కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ.. వెంటనే శాఖలు కేటాయింపు జరగకపోవడంపై ఎవరికి ఏ శాఖలు కేటాయిస్తారనే అంశంపై సర్వత్రా నెలకొన్న ఉత్కంఠకు ప్రభుత్వం తెరదించింది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు నేపథ్యంలో ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులుంటాయనే ప్రచారం జోరుగా సాగుతోందని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారనే ప్రచారం జరిగింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ తన వద్ద ఉన్న శాఖల్లోంచే కొత్తవారికి సర్దుబాటు చేశారు. పాత మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. కాగా.. మునిసిపల్, హోం, విద్య, మరికొన్ని శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. తదుపరి జరిగే మంత్రివర్గ విస్తరణ తర్వాత.. సీఎం ఈ శాఖలను కొత్త మంత్రులకు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత మంత్రుల వద్ద ఒకటికంటే ఎక్కువ శాఖలున్నాయి. కొత్త మంత్రులకు కూడా అదే తరహాలో కేటాయింపులు చేయడం గమనార్హం..! కొత్తగా రాష్ట్రమంత్రి వర్గంలోకి వచ్చిన గడ్డం వివేక్ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన తండ్రి గడ్డం వెంకటస్వామి(కాకా) కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వివేక్ అన్న.. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు వివేక్ కూడా అదే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం..! రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ఏర్పడిన తరువాత సీఎం మినహా 11 మందితో మంత్రివర్గం కొలువుదీరింది. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణపై తీవ్ర చర్చ జరిగినా.. అదిగో-ఇదిగో అంటూ రాజకీయవర్గాల్లో ప్రచారం జరిగింది. చివరికి ముగ్గురు కొత్త మంత్రులను నియమించారు. దీని వెనక భారీ కసరత్తే జరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక సమీకరణాలు, రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుని, కొత్త మంత్రుల పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొంటున్నాయి. అయితే.. కొత్త మంత్రుల రాకతో.. పాతవారి శాఖల్లో మార్పులుంటాయని ప్రచారం జరిగింది. అలాంటిదేమీ లేకపోవడంతో సీనియర్లుఊపిరి పీల్చుకున్నారనే చర్చ జరుగుతోంది.

## ప్రపంచ నైపుణ్య రాజధానిగా తెలంగాణ

**2030కల్లా శిక్షణ పూర్తికి.. స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం: శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణను 'ప్రపంచ నైపుణ్య రాజధాని'గా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ 'ఆర్మ్ హోల్డింగ్స్' ప్రతినిధులతో బుధవారం ఆయన సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గురించి సంస్థ ప్రతినిధులకు వివరించారు. సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చినందుకు ఆ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణకు యువతే పెద్ద ఆస్తి అని.. వారిలో ప్రతిభకు కొదువలేదని, కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారని వివరించారు. మలేసియాకు చెందిన 'స్ప్రింగ్ సెమీ కండక్టర్స్' సీఈవోతోనూ మంత్రి సమావేశమయ్యారు. "

## కేసీఆర్ ఫాంహౌస్‌లో జారిపడ్డ పల్లా

- విరిగిన ఎడమ తుంటి..
- యశోద ఆస్పత్రిలో శస్త్రచికిత్స
- పరామర్శించిన కేసీఆర్



**హైదరాబాద్ సిటీ/జనగామ, జూన్ 11:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గాయపడ్డారు. బుధవారం ఉదయం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసలో బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డారు. దీంతో ఆయన తుంటికి బలమైన గాయమైంది. వెంటనే చికిత్స కోసం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించి సాయంత్రం ఆపరేషన్ చేశారు. పల్లాకు ఆరు వారాలపాటు విశ్రాంతి అవసరమని సూచించారు. కాగా, బుధవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేసీఆర్.. అనంతరం యశోద ఆస్పత్రికి వెళ్లి రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కేసీఆర్ వెంట హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, సంతోషకుమార్ ఉన్నారు.

# నీటి నిల్వ నిర్ణయం అధికారులదే

- పంప్‌హౌస్ హెడ్‌కు తాకేంతవరకు నీటిని వారే నిల్వ చేశారు.. నేను ఆదేశాలివ్వలేదు
- ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు రూ.280 కోట్ల నిధులు విడుదల చేశాం
- ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో రుణాలు చెల్లించాలనుకున్నాం
- వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదు.. పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్
- మాజీ సీఎంపై కమిషన్ ప్రశ్నల వర్షం.. బహిరంగ విచారణపై కేసీఆర్ అభ్యంతరం


**హైదరాబాద్, జూన్ 11:** కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలన్న నిర్ణయం అధికారులదేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు తెలిపారు. పంప్‌హౌస్ హెడ్‌కు తాకేంతవరకు నీటిని వారే నిల్వ చేశారని చెప్పారు. నీటి నిల్వకు తాను ఎటువంటి ఆదేశాలూ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం తమ ప్రభుత్వ హయాంలో రూ.280 కోట్ల నిధులు విడుదల చేశామని, వాటిని వినియోగించే అధికారం కూడా అధికారులకు దఖలు పరిచామని వెల్లడించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయం నాటి మంత్రివర్గం తీసుకుందని, ప్రభుత్వ ఆమోదంతోనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామన్నారు. బ్యారేజీల కోసం స్థలాల ఎంపిక పూర్తిగా సాంకేతికంగానే జరిగిందని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం కోసం నిధులు సమీకరించేందుకే ఇరిగేషన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో ఆ రుణాలను తిరిగి చెల్లించాలనుకున్నామని వివరించారు. కానీ, వివిధ కారణాల వల్ల అది సాధ్యం కాలేదన్నారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ బుధవారం హాజరయ్యారు. అయితే విచారణకు ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓపెన్ కోర్టులో కేసీఆర్‌ను విచారించేందుకు కమిషన్ ఏర్పాట్లు చేయగా.. తనకు తీవ్రంగా జలుబు ఉందని, గుంపులో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఓపెన్ కోర్టు విచారణ వద్దని చెప్పడంతో కమిషన్ అందుకు అంగీకరించింది. అప్పటిదాకా ఓపెన్ కోర్టులో కూర్చున్నవారందరితోపాటు కేసీఆర్‌కు తోడుగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బయటికి పంపించింది. అనంతరం ముఖాముఖి విధానంలో కేసీఆర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన విచారణ 50 నిమిషాల పాటు కొనసాగింది. విచారణ సందర్భంగా 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార' పేరుతో ఇటీవల హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆంగ్ల ప్రతిని కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు. కేసీఆర్: కాళేశ్వరం బ్యారేజీలు కట్టాలనే నిర్ణయం



రాజకీయమైనదే అయినప్పటికీ.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) తెలిపింది. అక్కడ 165 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని లేఖ రాసింది. అందులోనూ 63 టీఎంసీలు ఎగువ రాష్ట్రాలకు వాటా ఉందని, ఆ రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టుకుంటే 63 టీఎంసీల నీరు దిగువకు రావని చెప్పింది. మరోవైపు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపగా... బ్యారేజీని 148 అడుగులతో కట్టడానికే అనుమతిస్తామని చెప్పారు. 152 అడుగులతో బ్యారేజీ కడితే ముంపు ఉంటుందని, ఇందుకు అంగీకరింబోమని అన్నారు. దీంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు నిర్ణయం తీసుకున్నాం. దీనికన్నా ముందు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం సాధ్యం కాదని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలని హైపవర్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై వ్యాప్కోసతోలైడార్ సర్వే చేయించగా.. మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉందని అందులో 230 టీఎంసీల నీటి వినియోగానికి మేడిగడ్డ వద్ద అవకాశం ఉందని నివేదిక ఇచ్చింది.

## కేసీఆర్ వెంట్రుక కూడా రేవంత్ పీకలేరు

**కాంగ్రెస్‌ను బజార్‌లో నిలబెడతాం: కేటీఆర్**



**హైదరాబాద్, జూన్ 11 :** గతంలో చిల్లర పనులు చేసి, బ్యాగులు మోసి జైల్లో పడిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులను కూడా జైల్లో పెట్టాలనే వికృత ఆలోచనతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. "రేవంత్.. ఓ చిల్లర ముఖ్యమంత్రి. ప్రభుత్వం నడపడం చేతగాని అసమర్థ నాయకుడు. మంత్రులకు శాఖలు కేటాయించే అధికారం కూడా లేనోడు. చివరకు ఢిల్లీకి వెళ్లి మంత్రిత్వ శాఖలు నిర్ణయించుకునే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్‌కు క్యాబినెట్ అంటే అర్థం కాదు. అది ఎలా పని చేస్తుందో కూడా తెలియదు. రాష్ట్ర ప్రయోజనాల కన్నా.. రాజకీయ స్వార్థమే ముఖ్యమనుకొని రాక్షసానందం పొందడం రేవంత్‌రెడ్డి నైజం" అని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి గురువునే కరకట్టకు తరిమేసిన కేసీఆర్‌ను ఆయనేమీ చేయలేరని, కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరని వ్యాఖ్యానించారు. బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా-ఈ రేసింగ్ విచారణల పేరిట రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## కేటీఆర్.. వీపు సాపు చేస్తరు జాగ్రత్త!

- ఇప్పటికైనా భాష మార్చుకో: మేడిపల్లి
- సీఎంపై చిల్లర వ్యాఖ్యలు సహించబోం: కాల్వ సుజాత
- బీసీలను మోసం చేస్తున్న ఆర్.కృష్ణయ్య: ఈరవత్రి

**హైదరాబాద్/న్యూఢిల్లీ, జూన్ 11:** కేటీఆర్ భాషను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యాఖ్యానించారు. అమెరికాలో చదివి, ఉద్యోగం చేసి వచ్చిన కేటీఆర్ భాష విని వీధి రౌడీలు సైతం సిగ్గుపడతారన్నారు. ఇప్పటికైనా భాష మార్చుకోని పక్షంలో తెలంగాణ ప్రజలు వీపు సాపు చేస్తరు.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేటీఆర్ అచ్చోసిన ఆంబోతులా రంకెలువేస్తూ సీఎం రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో తూలనాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పు చేసినందునే కాళేశ్వరం కమిషన్ ఆయనను విచారణకు పిలిచిందన్నారు. తమ అవినీతి బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌పై చిల్లర మల్లర మాటలు మాట్లాడితే ఇక సహించబోమంటూ కేటీఆర్‌నుద్దేశించి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌సర్సన్ కాల్వ సుజాత హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తోందని ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. 40 ఏళ్లుగా పోరాడిన ఆర్.కృష్ణయ్య.. బీజేపీలో ఉంటూ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సహకార ఉద్యమంలో యువతకు భాగస్వామ్యం కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి 120 మంది డిగ్రీ విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని, పిచ్చికుక్కలా రోడ్డుపై మొరుగుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు న్యూస్ 11. వేములవాడ..**రాజన్న క్షేత్రంలో సామాజిక సేవలో బ్రాహ్మణుల కోసం ఒక వసతి గృహం ఏర్పాటు చేసుకోవడం సంతోషం..బ్రహ్మణ వసతి గృహ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10 లక్షలు మంజూరు చేస్తున్న..రాజన్న ఆలయనికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం అనేక మంది వివిధ కులాల వారీగా సత్రాలు నిర్మాణం చేసుకోవడం జరుగుతుంది.. రాజన్న ఆలయ అభివృద్ధి లో నా స్వంత ఎజెండా అంటూ ఏమీ లేదుఅందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి 150 కొట్లు కేటాయించడం జరిగింది.రాజన్న ఆలయంలో పదివేల మంది వచ్చిన భోజనం చేసేలా అధునాతన అన్నదాన సత్రం నిర్మాణం చేయడం జరుగుతుంది..ఆలయ అభివృద్ధి పై త్వరలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ వివరించడం జరుగుతుంది.. గతంలో రెండు సార్లు రాజన్న ఆలయ చైర్మన్ గా పని చేయడం, రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్న..ఆలయంలో అడుగు పెట్టగానే ఒక ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడేలా ఆలయ అభివృద్ధిరాజకీయాలకు అతీతంగా అందరం కలిసి గట్టుగా రాజన్న ఆలయన్ని అభివృద్ధి చెసుకుందాం..ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం గౌరవాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ,నామాల లక్ష్మిరాజం, రామతీర్థపు రాజు, గడ్డం నర్సయ్య,రేగుల మల్లికార్జున్,డాక్టర్ మధు రాధాకిషన్, ఈశ్వర గారి నరహరిశర్మ, బుడంగారి మహేష్, పురాణం రాము, మామిడిపల్లి వెంకటేశం,గర్శకుర్తి వెంకటేశం,చంద్రగిరి శరత్,గోపన్నగారి చందు,నమిలకొండ ఉమేష్, మధు రఘునందన్, బ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల,ఉద్యమ కళాకారుల హామీలను
## తొందరగా పరిష్కరించాలని రాజన్నకు పూజలు

### రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

**తెలుగు వెలుగు న్యూస్ వేములవాడ.. 11ఌ6-2025** బుధవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం %ఖఖీ%కళాకారుల విభాగం పక్షాన దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కులను చెల్లించడం జరిగినది.తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా"చీమ శ్రీనివాసరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఉద్యమకారుల ఉద్యమ కళాకారులకు హామీ ఇచ్చిన అంశాన్ని గౌరవముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరణ దిశగా అడుగులు వేయాలని,మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి రావాలని కోరుతూ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికిమొక్కులు, ఉద్యమకారులు చెల్లించనైనదని అన్నారు. కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కళాబంధువుగా మారాలని కోరుచు న్నామని ఈనెల 14,15 తేదీలలో జరుగు మహా చండీయాగం కరీంనగర్ తపాల లక్ష్మీనరసిం హస్వామి ఆలయమునకు 33 జిల్లాల కళాకారుల ప్రతినిధులందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి,ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉద్యమ



కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, డాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్,కళాకారులు మిద్దె వినీత్, వెదిరే రవి,మామిండ్ల సత్తయ్య,ఎర్ర రవిరాజు,బండ రాయమల్లు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ పార్కింగ్ వద్ద పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం

### దాతల సహకారంతో అభాగ్యులకు 1510 రోజులుగా అన్నదాన కార్యక్రమం
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**తెలుగు వెలుగు న్యూస్ 11.** వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1510 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో బుధవారం రోజున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగాలి చింతలపల్లి కవిత రెడ్డి, హర్షిత రెడ్డి, సిద్ధార్థ రెడ్డి,జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్ళు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పాత సంతోష్,సగ్గు రాహుల్,అన్నం నర్సయ్య, చింతలపల్లి కవిత రెడ్డి,హర్షిత రెడ్డి, సిద్ధార్థ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజూరి సత్తయ్య,రవి, అభిలాష్ లత, అంజలి తదితరులు పాల్గొన్నారు..

## ఆలయాల రోడ్డు, ఆప్తుల భూమి ఖాబ్జా

**బాల్కొండ జూన్ 11:-** నిజామాబాదు జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నకాష్ గల్లీ లో నివసిస్తూన్న బి.రవి కిరణ్, వక్ర బుద్ధి తో శ్రీ నిమిషాంబ దేవి, కేదారేశ్వరి ఆలయాలకు చెందిన రోడ్డును తప్పుడు రిజిస్ట్రషన్ చేసుకొన్నారని ఆలయ సేవకులు బి.ఆర్ నర్సింగరావు ఆందోళసిన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.భారత దేశంలోనే నాలుగో ఆలయముగా ప్రసిద్ధిగాంచిన నిమిషాంబ దేవి ఆలయఓ తో పాటు శ్రీ కేదారేశ్వరి ఆలయం కూడా ఉంది.పై రెండు ఆలయాలు 523 సంవత్సరాల నుండి పూజలను అందుకుంటు న్నాయి.వీటిని బాల్కొండ లోని శ్రీ సోమక్షత్రియ నకాస్ సంఘం ద్వారా నిర్వహించ బడుతున్నాయి.2023 లో గ్రామ పంచాయతీ అనుమతితో రెండు ఆలయాలకు పడమటి భాగంలో 8 ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఉంది.ఈ ఆలయాలకు 20 ఫీట్ల దూరంలో కీ,శే,బి విట్టల్ కుమారుడు బి.రవి కిరణ్ నివాస గృహన్ని అనుకొని బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కు చెందిన ఖాళీ స్థలం ఉంది ఈ స్థలం నుండి పాములు మొదలగు విషపు పురుగులు ఇంట్లోకి వస్తున్నా యని ఆలయ పెద్దలకు చెప్పి తాత్కాలికంగా రేకులను ఆలయాల గోడలకు ఆనుకొని వేసుకుంటానని నమ్మించి ఆలయం కమిటీకి తెలుపకుండా ఏకంగా రోడ్డును రిజిస్ట్రేషన్ చేశారనే సంఘటన వెలుగులోకి రావడంతో ఆలయ కమిటీ వారూ అచ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**నమ్మించి మోసం చేశాడు - బాధితులు**

మా చిన్నాన్న కుమారుడు మాకు తెలుప కుండా మా భూమిని ఫేక్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బి. నర్సింగ్ రావు, బి.ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి బాల్కొండ మండల కేంద్రంలోని నకాష్ గల్లీ లో బి. రవి కిరణ్ అనే వ్యక్తి 1-31/1 ఇంటి నెంబర్ ను 2023 లొ తన భార్య పేరు మీద పూర్వపు గ్రామ పంచాయతీ అధికారికి "అమ్మమ్మయ్యా " ఇచ్చుకొని "ఓనర్ షిప్ సర్టిఫికెట్"సంపాదించి, ఆయన ఇల్లు తోపాటు ఇంటి ప్రక్కన ఉన్నపేద నాన్న, నడిపి నాన్న లకు చెందిన ఖాళీ స్థలాన్ని తన భార్య పేరు మీద గిఫ్ట్,డాక్యుమెంట్ నెం. 700/ 2023, రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదిలావుండగా కొన్ని ఎల్ల క్రితం బ్రతుకు తెరువుకు కోసం బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కుమారుడు నర్సింగ్ రావు, తమ వారసుల నుండీ వచ్చిన భూమిని చదును చేస్తూ ఉండగా బి.రవి కిరణ్ ఈ భూమి మాదని పక్క రిజిస్ట్రేషన్ ఉందని భూమిని చదును చేయకుండా అడ్డు తగిలి పైగా అతి తెలివి తో పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఆరోపణలు చేయడంతో భూ హక్కు దారులు అవాకై మే నెల 26 న ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు నర్సింగ్ రావు దరఖాస్తు



చేసుకున్నాడు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం (జూన్ 10) డి.ఎల్పి.ఓ శివకృష్ణ ఖాబ్జాకు గురైన రోడ్డుతో పాటు పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి,బి. రవికిరణ్ వద్ద ఉన్న రిజిస్ట్రేషనన్‌పరిశీలించిన డాక్యుమెంట్స్ లోసాక్షులుగా ఆర్మూర్ కు చెందిన వారితో పెట్టుకొని "ఫేక్" రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు.పై డాక్యుమెంట్స్‌లో బాల్కొండ లో కులం వారికి లేదా పక్కింటి వారికి లేదా బి.రవి కిరణ్ పెద్ద నాన్న నడిపి నాన్నాలైన కీ,శే,బి. లింబయ్య, బి.నర్సింలు కుమారులకు కూడా తెలుకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేశారని డి.ఎల్పి.ఓ శివకృష్ణబి. రవికిరణ్ మందలించి తొందర్లో రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సంఘటన స్థలంలో బి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి(జనరల్ సెక్రటరీ)గా ఎన్నిక



టిపిసిసి ప్రధాన కార్యదర్శి(జనరల్ సెక్రటరీ)గా ఎన్నికైన సంధర్భంగా టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి జనరల్ సెక్రటరీ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ వి. జగదీశ్వర్ గౌడ్ గారు..మీరు నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ,రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు మరియు నాయకులను కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని,కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకన్ని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని,ఏఐసీసీ మరియు టీపీసీసీ ఇచ్చిన ఈ అవకాశం నాలో బాధ్యతను,నిబద్ధతను మరింత పెంచాయని,కాంగ్రెస్ పార్టీ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా నాలో ఉత్సాహం నింపినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు..

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి.శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొరపల్లి పరుశురాములు నాగుల మల్లేష్ బొల్లం యాకయ్య శిరీష తదితరులు పాల్గొన్నారు

## భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ జన్మదిన వేడుకలు



ఈరోజు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ గారి జన్మదిన వేడుకలను శేర్లింగంపల్లి నియోజకవర్గం లో నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ అస్లాం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని కోరుకుంటానని అస్లాం గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనం మహేందర్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి తీసుకుపోవాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు అన్ని జిల్లాలను తిరుగుతూ అంబేద్కర్ భావాజాలని ఇంప్లిమెంట్స్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేర్ లింగంపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రమేష్. అనిల్ . మహేందర్ గారి అభిమానులు పాల్గొన్నారు

## అంగన్వాడీల్లో 'అమ్మ మాట - అంగన్వాడీ బాట'




**తెలుగు వెలుగు(ఏర్గట్ల మండలం )** నిజామాబాద్ జిల్లా ఏ ర్గట్ల మండలం ఈరోజుతొర్తిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 'అమ్మ మాట – అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరస్వతి సమక్షంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 3 సంవత్సరాల చిన్నారులను కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కలిసి కేంద్రాల ద్వారా అందజేసే సరుకులను గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రేమలత, లక్ష్మి, శైలజ, ఆయా సంజన, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల వేలం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయం

## మాధవరం కాంతారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పేదలకు చెందాల్సిన కూకట్పల్లి హౌసింగ్ బోర్డు భూములను వేలం పాట పేరుతో అన్యాక్రాంతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేసిన నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి కేపిహెచ్బి స్టేషన్కు తరలించారు. కాగా విషయం తెలుసుకున్న కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు అరెస్టైన పార్టీ శ్రేణులకు కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం పేరుతో కాంగ్రెస్ పార్టి వ్యాపారం చేస్తుందని ఆరోపించారు, ఎన్నికల్లో 420 హామీలను అమలు చేసేందుకు ఇలాంటి నీచ స్థితికి దిగజారధ రేవంత్ సర్కార్ ను ప్రశ్నించేందుకు శాంతియుత నిరసన తెలుపుతున్న బిజెపి శ్రేణులను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వ భూములను ఇందిరమ్మ ఇండ్లకు గానీ, కాలనీ ప్రజల సౌకర్యార్థం పార్క్ గా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మధు గౌడ్, వినోద్ కుమార్ గౌడ్, గోపి, గురుప్రసాద్, తోట రమేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రాములు, అనీల్, అనూష్, రేవతి, రేణుక, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రా షూరి చంద్రమోహన్ సాగర్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు కమిటీ సభ్యులు రాసూరి చంద్రమోహన్ సాగర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వివేకానంద నగర్ లోని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు అరికెపూడి గాంధీ హాజరై కేక్ కట్ చేయించి శాలువా కప్పి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ పిఏసి చైర్మన్ గాంధీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి. సంజీవరెడ్డి, వై హరినాథ్, కట్టా రవి, శ్రావణి రెడ్డి, సగర సంఘం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, కె.పి రాములు సాగర్, ఏం రాములు సాగర్, ప్రాంతీయ సగర సంగం నాయకులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, ఏ కొండయ్య సాగర్, సంగిశెట్టి గంగాధర్ సాగర్ , ఆర్కె దయాసాగర్, నాగరాల రామకృష్ణ సాగర్, వేముల సుదర్శన్



సాగర్, ఎమ్మెస్ భీమయ్య సాగర్, సిహెచ్ శ్రీనివాస్ సాగర్, కెపి శివసాగర్, మోడల్ వెంకటరమణ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా అడుగులు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజక వర్గంలో అనేక రోడ్లు అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని సంక్షేమం,అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అనపర్తి మండలం పెదపర్తిలో రూ.39.15 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లు, అనపర్తి మహాలక్ష్మి పేటలో రూ.13 లక్షల ఏమిటో నిర్మించిన సిసీ రోడ్డు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. బిక్కవోలు మండలం కొమరిపాలెంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లు,పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో రూ.66 లక్షలతో నిర్మించే ఏడు సీసీ రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. రాజుపాలెంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే ఏడు సీసీ రోడ్లకు, పైనలో 23 లక్షలతో నిర్మించే మూడు సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.అదే విధంగా జి దొంతమూరు శివారు బాలవరంలో రూ.9 లక్షలతో నిర్మించిన సిసీ రోడ్డు,జి. దొంతమూరులో19 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించి,రూ.15 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఎంపీడీవో ఎం రామకృష్ణారెడ్డి,కర్రి వెంకటరా మారెడ్డి,కర్రి శేషారత్నం ,ఓగిరెడ్డి రాధ,ఇంకా అనపర్తి ,బిక్కవోలు,రంగంపేట, పెదపూడి మండలాల ఎన్ డి ఏ నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాషింగ్టన్‌లో నిరసనలపై ట్రంప్ తీవ్ర హెచ్చరిక

## బలప్రయోగం తప్పదన్న అధ్యక్షుడు

వాషింగ్టన్‌లో సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేయొద్దని ట్రంప్ సూచనఆందోళన కారులపై "చాలా తీవ్రమైన బలప్రయోగం" ఉంటుందని హెచ్చరికదేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారని వ్యాఖ్యఆర్మీ 250వ వార్షికోత్సవం, తన 79వ పుట్టినరోజున ఈ పరేడ్‌లాస్ ఏంజెలెస్‌లో నిరసనల అణచివేతను సమర్థించిన అమెరికా అధ్యక్షుడుఅమెరికా సైన్యం 250వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శనివారం వాషింగ్టన్‌లో నిర్వహించ తలపెట్టిన సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపేవారిపై "చాలా తీవ్రమైన బలప్రయోగం" ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దేశాన్ని ద్వేషించేవారే ఇలాంటి నిరసనలకు పాల్పడతారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలను ట్రంప్ నార్త్ కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్‌లో సైనిక దళాల 250వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా చేశారు. ఈ వేడుకలు శనివారం నాటి కవాతుతో ముగుస్తాయి, అదే రోజు ట్రంప్ 79వ జన్మదినోత్సవం కూడా కావడం గమనార్హం. ఫోర్ట్ బ్రాగ్‌లో అమెరికా సైన్యం నిర్వహించిన క్షిపణి దాడి, హెలికాప్టర్ దాడి, ఒక భవనంపై జరిపిన దాడి ప్రదర్శనలను ట్రంప్ వీక్షించినట్లు సిన్హువా వార్తా సంస్థ నివేదించింది.నార్త్ కరోలినాకు బయలుదేరే ముందు ఓవల్ ఆఫీస్ నుంచి ట్రంప్ మాట్లాడుతూ.. సైనిక కవాతు సందర్భంగా గుమికూడే నిరసనకారులను "చాలా పెద్ద బలంతో" ఎదుర్కొంటామని అన్నారని, శాంతియుత ప్రదర్శనలు, హింసాత్మక ఘర్షణల మధ్య ఎటువంటి తేడా చూపకుండా ఈ హెచ్చరిక చేశారని న్యూయార్క్ టైమ్స్ ఈ పరిణామంపై వ్యాఖ్యానించింది .తాను ప్లాన్ చేసిన "అద్భుతమైన రోజు" గురించి గొప్పగా చెప్పిన ట్రంప్, ఎవరైనా నిరసనకారులు తలపడితే కఠినంగా వ్యవహరి స్తామని అన్నారు. "నిరసన చేయాలనుకునే వారు చాలా పెద్ద బలంతో ఎదుర్కోవలసి ఉంటుంది. నిరసనల గురించి నేను ఇంకా వినలేదు, కానీ మీకు తెలుసు, వీరు మన దేశాన్ని ద్వేషించే వ్యక్తులు, కానీ వారిని చాలా భారీ బలంతో ఎదుర్కొంటారు" అని ట్రంప్ పేర్కొన్నారు."సమగ్ర ఫెడరల్ ఇమిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా లాస్ ఏంజెలెస్ వారాంతంలో చెలరేగిన నిరసనలకు ప్రతిస్పందనగా వేలాది మంది నేషనల్ గార్డ్,




మెరైన్‌లను తన పరిపాలన మోహరించడాన్ని అధ్యక్షుడు ప్రశంసించిన కొన్ని నిమిషాల తర్వాత ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి" అని సదరు నివేదిక తెలిపింది. ఈ అశాంతి సంఘటనలలో కార్లు తగలబెట్టడం, అధికారులపై కాంక్రీట్ ముక్కలు విసరడం, యాపిల్ స్టోర్ వంటి చోట్ల దోపిడీలు జరిగాయని ఆ నివేదిక జోడించింది.ట్రంప్ వలస విధానాలను వ్యతిరేకించే కాలిఫోర్నియా నిరసనల మద్దతుదారులు మాత్రం, ఆ నిరసనలు చాలావరకు శాంతియుతంగా జరిగాయని, హింసాత్మక ఘటనలను ట్రంప్ మిత్రపక్షాలు, పరిపాలన వర్గాలు పెద్దవి చేసి చూపుతున్నాయని అన్నారు.

# సజ్జలకు మహిళా కమిషన్ నోటీసులు !



అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా పోల్చిన జర్నలిస్ట్ కు మద్దతుగా మాట్లాడటమే కాకుండా, ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన మహిళలను రాక్షసులు, పిశాచులు, సంకర తెగ అంటూ దూషించిన సజ్జలకు నోటీసులు పంపిసామన్నారు ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై సజ్జల వివరణ ఇవ్వాల్సి ఉంటుం దన్నారు.ఏపీ వ్యాప్తంగా సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ క్రమంలోనే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో రాయపాటి శైలజను కలిశారు రాజధాని ప్రాంత మహిళలు. వైసీపీ నేతలకు మహిళలు అంటే చులకన భావం ఏర్పడిందని, వైసీపీ హయాంలో తమను క్షోభకు గురి చేశారని, ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో కక్షపూరితంగా రాజధాని ప్రాంత మహిళలపై విషం కక్కుతున్నారని వాపోయారు.వైసీపీ 11సీట్లకే పరిమితం కావడానికి రాజధాని ప్రాంత మహిళలు కారణమని , అందుకే తమను కించపరిచేలా సజ్జల మాట్లాడారని మహిళా కమిషన్ చైర్మన్ కు కంప్లైంట్ చేశారు. ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని రాయపాటి శైలజ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదన్న ఆమె, కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై సజ్జల వివరణ ఇవ్వాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు.

# వి జగదీష్ గౌడ్ కి అభినందనల వెలువ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్ కి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి టి పి సి సి ప్రధాన కార్యదర్శిగా జగదీష్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేచారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొరపల్లి పరుశురాములు నాగుల మల్లేష్ బొల్లం యాకయ్య శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కష్టపడి పనిచేసి పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు రమేష్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , శివ చౌదరి రమణ తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్ పట్టణ SIను కలిసిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 11**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (%వా×%) గా కె వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా నవనిర్మాణ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు శాలువా మరి పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ గతంలో కూడా జహీరాబాద్ రూలర్ ఎస్సై మరియు హదునూరులో కూడా విధులు నిర్వహించిన అనుభవం వినయ్ కుమార్ కి ఉంది అని అదేవిధంగా జహీరాబాద్ లో శాఖ పరంగా ఎన్నో అనుభవాలు వినయ్ కుమార్ కి ఉంది మరియు పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమే అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి, అడ్వైజర్ న్యాయవాది టి అనూష, నవ నిర్మాణ ప్రజా సమితి అధ్యక్షులు మహమ్మద్ అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు, మహమ్మద్ అహ్మద్, హెూతీ, బీ గ్రామ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ వాజిద్ పటేల్ , న్యాయవాది ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

# లిక్కర్ కేసు చెవిరెడ్డికి అరెస్ట్ ఫియర్ !



వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ కేసులో తనను చేర్చాలని ప్రయత్నిస్తున్నారని.. పోలీసులు ఇలా చేయడం బాధాకరం అంటూ చెప్పుకొచ్చారు. లిక్కర్ కేసుతో సంబంధం లేని తనను ఇబ్బంది పెట్టి సంతోషపడాలని చూస్తున్నారన్నారు.గతంలో తన గన్ మెన్ గా పని చేసిన గిరి అనే వ్యక్తిని పోలీసులు బలవంతంగా విచారిస్తున్నారని..తన పాత్ర గురించి తప్పుడు సాక్ష్యం చెప్పాలని బెదిరిస్తున్నారని చెవిరెడ్డి ఆరోపించారు. తనను అరెస్ట్ చేయాలనుకుంటే తానే సిట్ ఆఫీసుకు వస్తానని ప్రకటించారు.అయితే , తనను పోలీసులు అరెస్ట్ చేయాలనుకుంటున్నారని చెవిరెడ్డి వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. ఈ లిక్కర్ కేసుతో ఏమాత్రం సంబంధం లేకుంటే ఆయన ఇంతలా హైరానా పడాల్సిన అవసరం లేదు. కానీ , కొద్ది రోజులుగా ఒకటే కంగారు పడిపోతున్నారు. నెక్స్ తనను అరెస్ట్ చేస్తారని ఆందోళన చెందుతున్నారు. కేసులో తనను అరెస్ట్ చేసినా చట్టబద్దంగా ఎదుర్కొంటానని ఎక్కడా చెప్పడం లేదు. పైగా, తానే సిట్ ఆఫీసుకు వస్తానని సిట్ అధికారులకు ఆఫర్ ఇవ్వడంపై చెవిరెడ్డి పాత్రపై ఆయనే ఓ క్లారిటీ ఇచ్చినట్లుగా ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# ట్రంప్ ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట

## సైన్యం నిలుపుదలపై కాలిఫోర్నియాకు ఎదురుదెబ్బ




లాస్ ఏంజెలెస్‌లో సైనిక బలగాల మోహరింపును ఆపాలన్న కాలిఫోర్నియా వినతి తిరస్కరణట్రంప్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ అత్యవసర పిటిషన్‌తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు ఇచ్చేందుకు ఫెడరల్ జడ్జి చార్లెస్ బ్రేయర్ నిరాకరణబుధవారం మధ్యాహ్నం 2 గంటల లోపు సమాధానం ఇవ్వాలని ట్రంప్ యంత్రాంగానికి ఆదేశంపోసీ కమిటాటస్ చట్టాన్ని ఉల్లంఘించారన్న కాలిఫోర్నియా అధికారుల వాదన60 రోజుల పాటు కొనసాగనున్న సైనిక పహారా, 134 మిలియన్ డాలర్ల వ్యయం అంచనాలాస్ ఏంజెలెస్‌లో సైనిక బలగాలను తక్షణమే మోహరించకుండా ట్రంప్ ప్రభుత్వాన్ని నిలువరించాలంటూ కాలిఫోర్నియా చేసిన అత్యవసర అభ్యర్థనను ఫెడరల్ జడ్జి తోసిపుచ్చారు. ఈ నిర్ణయంతో, దేశీయ సైనిక కార్యకలాపాలపై ఫెడరల్ అధికారాన్ని సవాలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది.సుమారు 4,000 మంది నేషనల్ గార్డ్ దళాలు, 700 మంది మెరైన్లు నగరంలో పహారా కాయకుండా అడ్డుకునేందుకు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు (టెంపరరీ రెస్ట్రెయినింగ్ ఆర్డర్) జారీ చేయడానికి అమెరికా డిస్ట్రిక్ట్ జడ్జి చార్లెస్ బ్రేయర్ నిరాకరించారు. దీనికి బదులుగా, కాలిఫోర్నియా అత్యవసర తీర్మానంపై తమ స్పందనను బుధవారం మధ్యాహ్నం 2 గంటల లోపు దాఖలు చేయాలని ట్రంప్ ప్రభుత్వానికి ఆయన గడువు ఇచ్చారు. ఈ మేరకు జిన్హువా వార్తా సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. అంతకుముందు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైనిక బలగాలను మోహరించడం సమాఖ్య చట్టాలను, ముఖ్యంగా పౌర చట్టాల అమలులో సైనిక దళాల వినియోగాన్ని నిషేధించే పోసీ కమిటాటస్ చట్టాన్ని ఉల్లంఘించడమేనని కాలిఫోర్నియా అధికారులు వాదించారు. గవర్నర్ గవిన్ న్యూసమ్, అటార్నీ జనరల్ రాబ్ బొంటా మంగళవారం ఉదయం దాఖలు చేసిన పిటిషన్‌లో, ఈ సైనిక ఉనికి రాష్ట్ర సార్వభౌమాధికారానికి "తక్షణ మరియు కోలుకోలేని హాని" కలిగిస్తుందని పేర్కొన్నారు. అయితే, న్యూసమ్ అభ్యర్థన "చట్టబద్ధంగా నిరాధారమైనది" అని ఫెడరల్ ప్రభుత్వ న్యాయవాదులు వాదించారు. సైనిక మోహరింపును అడ్డుకోవడం "అసాధారణమైన, అపూర్వమైన మరియు ప్రమాదకరమైన" చర్య అవుతుందని హెచ్చరించారు. అలాంటి చర్య "హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగ సిబ్బంది భద్రతకు ముప్పు కలిగిస్తుందని, ఫెడరల్ ప్రభుత్వం తన కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుందని" వారు వాదించారు.ఈ సైనిక మోహరింపు 60 రోజుల పాటు కొనసాగుతుందని, దీనికి సుమారు 134 మిలియన్ అమెరికా డాలర్లు ఖర్చవుతుందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద దేశీయ సైనిక కార్యకలాపాలలో ఒకటిగా నిలుస్తుంది. కాలిఫోర్నియా తీర్మానాన్ని పరిశీలించేందుకు జడ్జి బ్రేయర్ గురువారం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు విచారణను షెడ్యూల్ చేశారు. ట్రంప్ ప్రభుత్వం తమ వ్యతిరేక వాదనలను బుధవారం ఉదయం 11 గంటల కల్లా దాఖలు చేయాల్సి ఉండగా, కాలిఫోర్నియా గురువారం ఉదయం నాటికి స్పందించే అవకాశం ఉంది. ఒకవేళ జడ్జి బ్రేయర్ కాలిఫోర్నియాకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం 9వ యూఎస్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌కు వెళ్లే అవకాశం ఉంది. తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు ఫలితంతో సంబంధం లేకుండా, మోహరింపు రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ కాలిఫోర్నియా దాఖలు చేసిన అసలు దావా కొనసాగుతుంది.

# అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ

## థరూర్‌కు షేక్ హ్యాండ్!

ఆపరేషన్ సిందూర్" తర్వాత వివిధ దేశాలకు భారత ప్రతినిధి బృందాలుపాక్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని ప్రపంచానికి వెల్లడిమంగళవారం సాయంత్రం ప్రధాని మోదీతో ప్రతినిధుల సమావేశంతమ విదేశీ పర్యటన అనుభవాలను ప్రధానికి వివరించిన సభ్యుల ంఉగ్రవాదంపై పోరులో జాతీయ ఐక్యతను చాటిన వివిధ పార్టీల నేతలుమొత్తం ఏడు బృందాల్లో 50 మందికి పైగా ప్రస్తుత, మాజీ ఎంపీలు, దౌత్యవేత్తలు'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత, భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు




నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు.ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి

# కేసీఆర్‌పై కక్ష సాధింపు బీఆర్ఎస్ లైన్ ఇదే !

కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కాబో తున్నారు. ఈ విచారణను రాజ కీయంగా ఉపయోగిం చుకోవడానికి బీఆర్ఎస్ పక్కా ప్రణాళిక రెడీ చేసుకుంది. భారీ బలప్రదర్శనకు




రంగం సిద్ధం చేసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి కార్యకర్తల్ని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇప్పటికే పార్టీ వాట్సాప్ గ్రూపుల్లో అందరూ రావాలని సమాచారం పంపారు. పార్టీ నేతలకు వ్యక్తిగతంగా టార్గెట్లు పెట్టారు.కాళేశ్వరం కేసు పూర్తిగా రాజకీయ పరమైనదని బీఆర్ఎస్ భావిస్తోంది. ఆ దిశగానే ఎదుర్కోవాలని నిర్ణయించింది. తెలంగాణ సాధించిన .. తెలంగాణ ఇరిగేషన్ రంగంలో చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ ను వేధిస్తున్నారని.. కక్ష సాధింపులతో వ్యవహరిస్తు న్నారని ప్రజల్లోకి తీసుకెళ్లేలా బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఓ మాజీ ముఖ్యమంత్రిని విచారణ కమిషన్ ముందు హాజరయ్యేలా చేయడమే అవమానకరమని.. ఇలా చేయడం ద్వారా తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి నట్లేనని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.కేసీఆర్ పెద్దగా జనం లేకుండా విచారణ కమిషన్ కు హాజరైతే.. ఆయనను అందరూ మర్చిపోయారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసే అవకాశం ఉంది. అందుకే .. కేసీఆర్ కు భారీ మద్దతు ఉందని చూపించాలని బీఆర్ఎస్ నిర్ణయించుకుంది. అనుకున్న విధంగా జనం లేకపోతే.. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ నెగెటివ్ ప్రచారం జరుగు తోంది. అలాంటివాటిని ఇప్పుడు బీఆర్ఎస్ తట్టుకునే పరిస్థితుల్లో లేదు. కుటుంబంలో ఏర్పడిన స్పర్థలు ఇతర కారణాలతో.. పార్టీ భవిష్యత్ పై చర్చ జరుగుతున్న సమయంలో.. బలప్రదర్శన చాలా కీలకమని నమ్ముతున్నారు.అవసరం లేని రాజకీయాలతో.. కేవలం కుట్ర పూరితంగా కక్ష పూరితంగానే కేసీఆర్ ను ప్రశ్నిస్తున్నారన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు .. కేసీఆర్ కమిషన్ ముందు హాజరు కావడాన్ని ఉపయోగించుకోనున్నారు. ఇది కక్ష సాధింపు అని ప్రజలకు నమ్మకం కలిగిస్తే అది బీఆర్ఎస్ కు మేలు జరుగుతుంది. ఒక వేళ తప్పేముందని ప్రజలు అనుకుంటే.. ఓవరాక్షన్ చేసినట్లవుతుంది.

# ఏసీబీ రైడ్స్ అదుపులో ఇరిగేషన్ ఈఈ

తెలంగాణలో ఏసీబీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్, సిద్ధిపేట, కరీంనగర్లోని 12 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేస్తోంది. ఇరిగేషన్ శాఖ ఈఈ నూనె శ్రీధర్పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకుంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలో ఆయన పనిచేశారు. ఇవాళ మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ నేపథ్యంలో ఈ తనిఖీలు చర్చనీయాం శంగా మారాయి.




# కింగ్ మేకర్ నేషనల్ మీడియాలో చంద్రబాబు ఇంటర్వ్యూలు !



మోదీ 3.0 వచ్చి ఏడాది అయింది. ఈ సందర్భంగా జాతీయ మీడియాలన్నీ చంద్రబాబు ఇంటర్వ్యూలు తీసుకుంటున్నాయి. ఎక్స్ క్లూజివ్ అంటూ ప్రైజ్ టైమ్ లో ప్రసారం చేస్తున్నాయి. చంద్రబాబు మాట్లాడే మాటల్ని హెడ్ లైన్స్ గా ప్రచారం చేస్తున్నాయి. ఇది జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు ప్రాధాన్యతను గుర్తు చేస్తున్నాయి. అయితే చంద్రబాబు రాజకీయం విషయంలో అందరి అంచనాలను తల కిందులు చేస్తున్నారు. మోదీతో.. ఎన్డీఏతో ఏడాది తర్వాత కాస్త గ్యాప్ ఉందని చెప్పాలనుకున్న మీడియాకు అలాంటి చాన్స్ ఇవ్వలేదు. పూర్తి స్థాయిలో ఎన్డీఏకు మద్దతుగా .. ఎన్డీఏ విధానాలకు పూర్తి మద్దతు ఇస్తూ..తనదైన రీతిలో ఇంటర్వ్యూలు ఉన్నారు.ప్రధాని మోదీ దేశానికి సరైన సమయంలో.. సరైన నాయకుడని ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దేశానికి అత్యంత బలవంతుడైన ప్రధాని కావాలని.. ఖచ్చితంగా ప్రధాని మోదీ ఆ పాత్రను సమర్థంగా నిర్వహిస్తున్నారని అంటున్నారు. ఇక దక్షిణాది విషయంలో ఉన్న అసంతృప్తుల్ని.. సెంటిమెంట్లను టీడీపీకి అన్వయించేందుకు జాతీయ మీడియా చేసిన ప్రయత్నాలనూ నిర్వీర్యం చేశారు. హిందీ భాష విషయంలో చంద్రబాబు .. ఎలాంటి రక్షణాత్మక ప్రకటనలు చేయలేదు. అలా చేసి ఉంటే జాతీయ మీడియా రెచ్చిపోయేది. కానీ చంద్రబాబు.. ప్రాంతీయ భాషల విషయంలో మరో చర్చే ఉండదని.. కానీ హిందీ నేర్చుకుంటే తప్పేమీ లేదని స్పష్టం చేశారు. భాష విభజనకు కారణం కాదనిఅది బంధాలను నిర్మిస్తుందని చంద్రబాబు చెప్పారు. ఇది అందర్నీ ఆకట్టుకుంది.ప్రధాని మోదీ పరిపాలన విషయంలో చంద్రబాబు వందకు వంద శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్డీఏతో ఏ విషయంలోనూ చిన్న సమస్య కూడా రాలేదని చెబుతున్నారు. జాతీయ మీడియా అంతా ఆయనను కింగే మేకర్ అని సంబోధించడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ స్థిరత్వంపై ఎలాంటి సందేహాలు రాకుండా.. చంద్రబాబు చాలా పక్కాగా రాజకీయం చేస్తున్నారని ప్రశంసిస్తున్నాయి. అయితే చంద్రబాబు మాత్రం .. ఇలాంటి మాటల్ని పెద్దగా పట్టించుకోవడంలేదు. కింగ్ మేకర్ అనే పదాన్ని కూడా ఆయన యాక్సెప్ట్ చేయడం లేదు.మోదీ 3.0 గత రెండువిడతల కన్నా సక్సెస్ ఫుల్‌గా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. సరిహద్దుల్లో అత్యంత కఠినమైన పరిస్థితుల్ని సైతం సమర్థంగా ఎదుర్కొన్నా ఉన్న ప్రశంసలు లభిస్తున్నాయి. చంద్రబాబు ఇస్తున్న సపోర్టు కీలకమని జాతీయ మీడియా అభిప్రాయపడుతోంది.

# సా.రెడ్డి Vs సజ్జల జగన్‌కు ఎవరు కరెక్ట్



ప్యాలెస్‌లో కాదు ప్రజల్లోకి వచ్చి కాస్త ప్రజాభిప్రాయం వినండి .. అని జగన్ రెడ్డికి విజయసాయిరెడ్డి చెప్పారు. కోటరీని నమ్ముకోవద్దు.. కోట నుంచి బయటకు వచ్చి ప్రజల ఫీడ్ బ్యాక్ తెలుసుకోండిఅని సలహాలు ఇచ్చారు. అయితే ఆ విజయసాయిరెడ్డి చంద్రబాబుతో చేయి కలిపి ఇలాంటి సలహాలు ఇస్తున్నారని జగన్ ఫీలయ్యారు. అందుకే ఆయన తనతో ఎలా ప్రయాణించారన్నది మర్చిపోయి ప్రెస్మీట్‌లో సులువుగా నింద వేసేశారు. ఇప్పుడు జగన్ రెడ్డికి దూరం జరిగినప్పుడు విజయసాయిరెడ్డి కూడా హ్యాపీ ఫీలవుతూంటారు. ఇంకా చెప్పాలంటే జగన్ రెడ్డి, వైసీపీ ఎదుర్కొంటున్న పరిస్థితులకు ఆయన పగలబడి నవ్వుకుని ఉంటారు.

**వైసీపీని సంఘ విద్రోహశక్తిగా మారుతున్న సలహాదారులు**

వైసీపీని ఓ సంఘ విద్రోహశక్తిగా మార్చేలా ఇప్పుడు సలహాదారులు జగన్ రెడ్డిని నడిపిస్తున్నారు. రౌడీషీటర్లకు మద్దతు తెలియచేయడంతోనే .. ఆ పార్టీ తన ఓటు బ్యాంకును కూడా రిస్క్ లో పెట్టుకుంది. ఇప్పుడు అమరావతి మహిళలపై ఏకపక్షంగా ముద్ర వేసే ప్రయత్నం చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఆగ్రహాన్ని చవి చూస్తోంది. ఇప్పటి వరకూ సాక్షి మీడియా నుంచి క్షమాపణ రాకపోగా.. సమర్థింపులు పెరిగిపోతున్నాయి. టీడీపీ వాళ్లు అలా అన్నారని .. జగన్ రెడ్డి ట్వీట్లు పెట్టుకుంటున్నారు. ఈ వ్యవహారంతో వైసీపీ నేతలు జుగుప్సాకారంగా గతంలో చేసిన వ్యాఖ్యలు అన్నీ వైరల్ అవుతున్నాయి.

**విజయసాయిరెడ్డి ప్లేస్ ను సజ్జల కొట్టేసినప్పటి నుంచే సమస్యలు**

వైసీపీకి అతి పెద్ద సమస్య రాజకీయాల్ని అర్థం చేసుకోలేకపోవడం. బూతులు తిట్టి రాజకీయాలు చేయాలనుకోవడం. ఇలా ఎందుకు చేస్తారో కానీ.. గతంలో రాజకీయాలు చేసేవారు. విజయసాయిరెడ్డి పార్టీ వ్యవహారాల్ని చూసుకున్నంత కాలం ఆ పార్టీ పరిస్థితి బాగానే ఉండేది. 2019లో వైసీపీ విజయంలో విజయసాయిరెడ్డిది కీలక పాత్ర. ఆ విషయం పార్టీ ముఖ్యులందరికీ తెలుసు. కానీ 2024 పరాజయంలో పాత్ర ఎవరిది.. విజయసాయిరెడ్డి ప్లేస్ ను కొట్టేసిన సజ్జల రామకృష్ణారెడ్డి. ఆయన మాత్రం నీటుగా ఉంటూ అందర్నీ బూతు రాయుళ్లను చేశారు. పార్టీని భ్రష్టుపట్టించారు.

**బయటకు వచ్చేసినందుకు విజయసాయిరెడ్డి ఫుల్ హ్యాపీ**

ఇప్పుడు విజయసాయిరెడ్డి వైసీపీ దుస్థితి చూసి పగలబడి నవ్వుకుంటూ ఉంటారు. కోటరి జగన్ రెడ్డిని, ఆ పార్టీని ఖచ్చితంగా దివాలా తీయిస్తుందని ఆయనకు బాగా తెలుసు. ముందుగానే ఆయన తప్పించుకున్నారు. తన లాంటి ఓ లాయర్ లీడర్ ను కించ పరచి బయటకు వెళ్లిపోయేలా చేసిన జగన్ రెడ్డికి తగిన శాస్తి జరుగుతుందని ఆయన అనుకుంటూ ఉంటారు. సజ్జలను నెత్తి మీద పెట్టుకున్నంత కాలం.. జగన్ రెడ్డికి దరిద్రం వదలదని వైసీపీనే అంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

# రక్త సంబంధాల గురించి మాట్లాడేందుకు సిగ్గుందా

## రోజాకు షర్మిల కౌంటర్



వైఎస్ జగన్ పై నిత్యం విమర్శలు చేస్తున్న వైఎస్ షర్మిలకు రక్త సంబంధాల గురించి తెలియదని , సొంత అన్నయ్యపై రాజకీయ స్వార్ధం కోసం విమర్శలు చేస్తుందన్న మాజీ మంత్రి రోజాకు తాజాగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు షర్మిల. రక్త సంబంధాల గురించి, అక్కా , చెల్లెళ్ళ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. రక్త సంబంధం విలువ ఏంటో తనకు మాత్రమే తెలుసు అని అన్నారు ఆమె.తన ఇంటి నుంచే తనపై విష ప్రచారం చేశారని , తనకు అక్రమ సంబంధాలు అంటగట్టారని , తను వైఎస్సార్ కు పుట్టలేదని సైతాన్ సైన్యంతో ప్రచారం చేయించారని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. జగన్ అడిగాడు అని, తన భర్త, పిల్లలను వదిలేసి మూడు వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశానని , అది రక్తసంబంధానికి ఇచ్చిన విలువ అంటూ షర్మిల భావోద్వేగానికి లోనయ్యారు. పాప నీ ప్రాణం కావాలని జగన్ అడిగినా వెంటనే ఇచ్చేదాన్ని అంటూ చెప్పుకొచ్చారు.తల్లిని,చెల్లిని దూరం చేసుకున్న నాడే మీరు మనిషి జాబితా నుంచి బయటకొచ్చారని ఫైర్ అయ్యారు షర్మిల. మీరు అసలు మనుషులు కాదంటూ నిప్పులు చెరిగారు. రక్త సంబంధాల గురించి మాట్లాడేందుకు రోజాకు సిగ్గుండాలి అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు .చంద్రబాబుకు మద్దతు ఇచ్చే పరిస్థితి వైఎస్సార్ బిడ్డకు లేదని, ఎవరు ఎవరికీ మద్దతు ఇచ్చారో రాష్ట్రమంతా తెలుసు అని అన్నారు షర్మిల. ఐదేళ్ళు జగన్ బీజేపీకి మద్దతు ఇచ్చాడని, వైఎస్సార్ వ్యతిరేకించిన పార్టీ కోసం జగన్ ఊడిగం చేశాడని అన్నారు.

# కొమ్మినేనికీ పొన్నవోలే నిరంజన్ రెడ్డి స్థాయిలేదా !




కొమ్మినేని తనకు 70 ఏళ్లు అని.. గుండెల్లో దడ ఉందని.. యూరిన్ ఇన్ ఫెక్షన్ ఉందని జైలుకు పంపవద్దని జడ్జిని వేడుకున్నాడు. కనీసం ఆయన బాధను పొన్నవోలు బలంగా చెప్పలేకపోయారు. అసలు ఆ మాటలన్నది కొమ్మినేని కాదని న్యాయమూర్తికి అర్థమయ్యేలా చెప్పలేకపోయారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సెక్షన్లు తీసేసినా .. జడ్జి మాత్రం కొమ్మినేనికి రిమాండ్ కు పంపారు. దీంతో ఈ వయసులో ఆయన ఇబ్బంది పడాల్సి వస్తోంది.అసలు పొన్నవోలు సుధాకర్ రెడ్డిని ప్రతీ కేసులో ఎందుకు పంపుతారో వైసీపీ నేతలకు అర్థం కావడం లేదు. ఆయనకు కనీస లా సెక్షన్లు తెలియని కాసేపు మాట్లాడితే ఎవరికైనా అర్థం అవుతుంది. రాజకీయ ప్రత్యర్థులతో వాదించినట్లుగా కోర్టులో జడ్జిలతో వాదించడం ఆయన ప్రత్యేకత. కేసులో ఏమీ లేకపోయినా పొన్నవోలు మాట్లాడే విధానం చూసి న్యాయ మూర్తులకు కోపం వచ్చేలా ఉంటుంది. పొన్నవోలును చాలా సార్లు న్యాయమూర్తులు హెచ్చరించారు కూడా.కొమ్మినేని బాధను అర్థం చేసుకుని అయినా జగన్ రెడ్డి.. రాజ్యసభ సభ్యుడు.. నిరంజన్ రెడ్డిని పంపి ఉండాల్సిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన సుప్రీంకోర్టు లాయర్ కాబట్టి.. కొమ్మినేని ఆ మాటలు అనలేదని.. యాంకర్ గా ఉన్నారని చెప్పి ఎలాగోలా కవర్ చేసేవారు. కానీ కొమ్మినేని జైలుకు పోతేనే వైసీపీకి కాస్త రాజకీయ లాభం ఉంటుందని అనుకు న్నారేమో కానీ.. పొన్నవోలును పంపించారు. ఆయన తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపిం చుకున్నారు

# కశ్మీర్ వివాదం.. ట్రంప్ మధ్యవర్తిత్వంపై అమెరికా కీలక వ్యాఖ్యలు




కశ్మీర్‌పై ట్రంప్ మధ్యవర్తిత్వానికి ఆస్కారముందన్న అమెరికా ప్రతినిధిభారత్ వ్యతిరేకించినా ఆగని అమెరికా వాదనద్వైపాక్షిక సమస్యేనని పునరుద్ఘాటించిన భారత విదేశాంగ శాఖఇటీవలి కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసిన భారత్‌ట్రంప్ ఘనతేనంటూ అమెరికా అధికారుల ప్రశంసలుకశ్మీర్ వివాదంలో బయటి వ్యక్తుల జోక్యాన్ని భారత్ మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, అమెరికా మాత్రం ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నించినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ నిన్న వ్యాఖ్యానించారు.ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన గురించి ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బ్రూస్ బదులిస్తూ "అధ్యక్షుడి మనసులో ఏముందో, ఆయన ప్రణాళికలేంటో నేను చెప్పలేను" అన్నారు. అయితే "అధ్యక్షుడు ట్రంప్ వేసే ప్రతి అడుగు దేశాల మధ్య దశాబ్దాల విభేదాలను, యుద్ధాలను పరిష్కరించ˘డానికేనని మనందరికీ తెలుసు. కాబట్టి, ఆయన అలాంటి (కశ్మీర్) అంశాన్ని పరిష్కరించాలనుకోవడంలో ఆశ్చర్యం లేదు" అని ఆమె పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ "జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఏ సమస్య అయినా భారత్, పాకిస్థాన్ ద్వైపాక్షికంగానే పరిష్కరించు కోవాలన్నది మా సుదీర్ఘకాల జాతీయ విధానం. ఆ విధానంలో ఎలాంటి మార్పూ లేదు. పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడమే ప్రస్తుతం మిగిలి ఉన్న అంశం" అని స్పష్టం చేశారు. పొరుగు దేశాలతో వివాదాల్లో మూడో వ్యక్తి ప్రమేయాన్ని భారత్ తిరస్కరించడానికి 1972 నాటి తాష్కెంట్ ఒప్పందం కూడా ఒక ఆధారమని ఆయన గుర్తుచేశారు.ఇటీవల భారత పార్లమెంటరీ బృందం (శశి థరూర్ నేతృత్వంలో) డిప్యూటీ సెక్రటరీ లాండౌతో భేటీ అయినప్పుడు, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అమెరికా బలమైన మద్దతును, ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పునరుద్ఘాటించిందని బ్రూస్ తెలిపారు. కశ్మీర్ విషయంలో ట్రంప్‌ను ప్రశంసిస్తూ "ఎవరూ ఊహించని విధంగా కొందరిని చర్చల టేబుల్ వద్దకు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి ఆయన. ఆయన ప్రణాళికల గురించి నేను మాట్లాడలేను, కానీ ఆయన స్వభావం ప్రపంచానికి తెలుసు" అని అన్నారు.గత నెలలో భారత్, పాకిస్థాన్ మధ్య నాలుగు రోజులపాటు జరిగిన ఘర్షణల్లో కాల్పుల విరమణకు అమెరికానే మధ్యవర్తిత్వం వహించిందన్న వాదనను కూడా ఆమె పునరుద్ఘాటించారు. ఈ వాదనను భారత్ ఇప్పటికే ఖండించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ల వల్లే ఇది సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు. అయితే, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వాదనలను తోసిపుచ్చారు. ఇరు దేశాలు ద్వైపాక్షిక స్థాయిలో సైనిక చర్యలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నాయని ఆయన స్పష్టం చేశారు. "ఆపరేషన్ సిందూర్"లో భారత సైనిక బలమే పాకిస్థాన్‌ను కాల్పుల విరమణకు అంగీకరించేలా చేసిందని జైస్వాల్ తెలిపారు.

# గాలి జనార్ధన్ రెడ్డి శిక్షపై తెలంగాణ హైకోర్టు స్టే!



మైనింగ్ డాన్ గాలి జనార్ధనా రెడ్డికి అదృష్టం కలసి వస్తోంది. ఎన్నో ఏళ్ల వాయిదాల తర్వాత విచారణ పూర్తి చేసి శిక్ష ఖరారు చేస్తే.. పై కోర్టులో ఆయనకు ఊరట లభించింది. ఆయనకు విధించిన శిక్షపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఆయన విదేశాలకు వెళ్లకూడదని..పాస్ పోర్టు సరెండర్ చేయాలని ఆదేశించింది. శిక్ష ఖరారయ్యే వరకూ ఆయన కండిషనల్ బెయిల్ పై ఉన్నారు. విదేశాలకు వెళ్లాల్సిన ప్రతీ సారి కోర్టు అనుమతి తీసుకునేవారు. పది లక్షలు చెప్పిన రెండు ష్యూరిటీలు కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. తాను ప్రజా ప్రతినిధినని.. ప్రజలకు సేవ చేయాల్సి ఉందని గాలి జనార్దన్ రెడ్డి వాదించారు. తాను అక్రమ మైనింగ్ చేయలేదని ఆయన వాదించలేదు. తనపై ఎంతో మంది ఆధారపడి ఉన్నారని.. ఆయన చెప్పారు. గతంలో తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ శ్రీలక్ష్మికి ఊరట లభించింది. తర్వాత సుప్రీంకోర్టు ఆమెపై విచారణ జరపాలని ఆదేశించింది. ఆ విచారణ జరగాల్సి ఉంది. నిందితులందరికీ శిక్షపడినా ఆమె మాత్రం హైకోర్టు ఉపశమనంతో విచారణ నుంచి తప్పించుకున్నారు. మరోసారి ఆమె ప్రమేయంపై విచారణ జరగాల్సి ఉంది.గాలి జనార్ధన్ రెడ్డికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో ఆయన .. కర్ణాటకలోని గంగావతికి ఎమ్మెల్యేగా అనర్హతకు గురయ్యారు. ఇప్పుడు శిక్షపై హైకోర్టు స్టే విధించడంతో అక్కడ ఉపఎన్నిక జరిగే అవకాశం లేదు. మళ్లీ ఆయనపై హైకోర్టు విచారణ జరిపి శిక్ష ఖరారు చేస్తే అనర్హతా వేటు పడుతుంది.. ఆయన మైనింగ్ చేసినట్లుగా సాక్ష్యాలు లేదనుకుంటే కేసు కొట్టేస్తారు. ఏది జరిగినా మళ్లీ ఇరు వర్గాలు సుప్రీంకోర్టుకు వెళ్తాయి. ఈ కేసు మరింత కాలం సాగడం ఖాయమని తాజా పరిణామాలతో స్పష్టమవుతోంది.

# యూట్యూబ్ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి


ప్రస్తుతం అన్ని పెద్ద పెద్ద చానల్లో మాదిరిగానే యూట్యూబ్ న్యూస్ అత్యంత ప్రజాదరణతో ,ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారిదిగా నిలుస్తూ.. తక్షణమే ఎటువంటి వార్తలైనా ప్రసారం చేస్తూ ప్రపంచానికి అందిస్తున్నాయి. యూట్యూబ్ ఛానల్ లేకుంటే ప్రఖ్యాత కట్టడాలు ప్రముఖ నగరాలు అభివృద్ధి చెందిన దేశాలు వాటి సంస్కృతి సాంప్రదాయాలు ప్రజలకు వివరించాలన్న చాలా కష్టపరంగా ఉండేది యూట్యూబ్ న్యూస్ ఛానల్ అనేక విషయాల్లో ప్రజలకు సేవ చేస్తూ వాళ్ళని అప్రమత్తం చేస్తూ విజ్ఞాన వంతు లుగా చేస్తున్న అంటే యూట్యూబ్ ఛానల్ మహిమే.ఎలక్ట్రానిక్ మీడియా యూట్యూబ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి ప్రభుత్వం వీరికి విరి విధానాలు రూపొందించి ఐదు సంవత్సరాలు పైబడి సీనియార్టీ ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు తప్పక ఇవ్వాలి 1. ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ 2. లోగో 3. ఐదు సంవత్సరాల సీనియారిటీ 4. ఎం ఎస్ ఎం ఈ 5. ఐడి కార్డు 6. ఆధార్ కార్డు 7. లేబర్ సర్టిఫికెట్ 8. ప్రసారం చేసిన వీడియోలు పై వాటిని ప్రామాణికంగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించి అక్రిడేషన్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని యూట్యూబర్స్ యూనియన్ కోరుతుంది11. ధన్యవాదాలు

# కేసీఆర్ ఫామ్హౌస్కు కవిత దంపతులు



సిద్దిపేటలోని కేసీఆర్ ఎర్రవల్లి ఫామహౌసు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెళ్లారు. లేఖ వివాదం తర్వాత తొలిసారి ఫామ్ హౌస్కు కవిత వెళ్లారు. తన భర్త అనిల్తో కలిసి వెళ్లారు. కాగా, నిన్నటి నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్లోనే ఉన్నారు. మరోవైపు ఈరోజు(బుధవారం) కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరుకానున్నారు.

# సింగర్ మంగ్లీకి షాక్.. కేసు నమోదు



TG: మంగ్లీకి చేవెళ్ల పోలీసులు షాక్ ఇచ్చారు. బర్త్ డే పార్టీలో డ్రగ్స్ వినియోగించినందుకు మంగ్లీతోపాటు పార్టీకి హాజరైన పలువురిపై కేసు నమోదు చేశారు. చేవెళ్ల త్రిపుర రిసార్ట్లో బర్త్ డే పార్టీ ఇచ్చారు మంగ్లీ. ఆ రిసార్ట్పై రైడ్ చేసిన పోలీసులు భారీగా గంజాయి, విదేశీ మద్యాన్ని సీజ్ చేశారు. పార్టీకి వచ్చిన వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. పలువురికి గంజాయి పాజిటివ్ వచ్చిందని తెలుస్తోంది.

# మద్దతు ధర ఏది : జగన్



AP: తమ పాలనలో పంటలకు కనీస మద్దతు ధర లభించిందని జగన్ వెల్లడించారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయడంతో మార్కెట్లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చిందన్నారు. 2023-24లో పొగాకు ?366కు అమ్ముడైందని, ఇప్పుడు ?240కి కూడా ఎవరూ కొనడం లేదని ఆరోపించారు. 220 మిలియన్ టన్నులు సేకరించాల్సి ఉంటే, 40 మి.టన్నులే ప్రొక్యూర్ చేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రంప్పై పోస్టులకు చింతిస్తున్నా: మస్క్




ట్యాక్స్ బిల్లుకు సంబంధించి బిలియనీర్ మస్క్, %ఖూ% ప్రెసిడెంట్ ట్రంప్ మధ్య కొద్దిరోజులుగా మాటల యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ను విమర్శిస్తూ తాను చేసిన పోస్టులపై క్షమాపణలు చెబుతూ ట్వీట్ చేశారు. 'గత వారం ట్రంప్ గురించి చేసిన కొన్ని పోస్టులపై చింతిస్తున్నా. అవి చాలా దూరం వెళ్లాయి' అని పేర్కొన్నారు. దీంతో వారిద్దరి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# కమిషన్కు నివేదిక అందజేసిన కేసీఆర్!



TG: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో KCRను అధికారులు ప్రశ్నిస్తున్నారు. స్వల్ప అనారోగ్యంతో ఉన్న ఆయన విజ్ఞప్తితో కోర్టు హాల్లో పరిమిత సంఖ్యలో అధికారులు ఉన్నారు. జస్టిస్ పీసీ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్తో పాటు నోడల్ అధికారులు శ్రీనివాస్, విజయభాస్కర్ రెడ్డి విచారిస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కేసీఆర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కాళేశ్వరంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



TG: కాళేశ్వరం గురించి రెండు రోజుల్లో ప్రెస్ మీట్‌పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. 'కాళేశ్వరానికి సంబంధి ంచిన డాక్యుమెంట్లన్నీ బయటపెడతా. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతున్నది కిషన్ రెడ్డి' అని అన్నారు. అలాగే అధిష్ఠానంతో కర్ణాటకలో కులగణనకు సంబంధించి మాత్రమే చర్చించామని, మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని సీఎం పేర్కొన్నారు.

# యూపీఐ యూజర్స్కు షాక్?




యూపీఐ యూజర్స్కు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. యూపీఐ చెల్లింపులు రూ.3 వేలు దాటితే ఛార్జీలు విధించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం కేంద్రం పరిశీలనలో ఉంది. బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు అందిస్తున్న సేవలకు ప్రయోజనం చేకూర్చే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం.

# 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ

## రక్షణ బడ్జెట్‌ను అమాంతం పెంచేసిన పాక్!




పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌లో 20 శాతం పెరుగుదల2025-26 ఆర్థిక సంవత్సరానికి 2.55 లక్షల కోట్ల పాక్ రూపాయల కేటాయింపుభారత్‌తో పెరిగిన ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా వైఫల్యాల ప్రభావం'ఆపరేషన్ సిందూర్' ఘటనతో సైన్యంపై పెరిగిన ఒత్తిడిఆర్థిక కష్టాల్లోనూ సైనిక వ్యయం పెంపుపై ప్రతిపక్షాల తీవ్ర విమర్శలుభారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వేళ, అంతర్గతంగా భద్రతా వైఫల్యాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దపీట వేశారు.తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, రక్షణ రంగానికి 2.55 లక్షల కోట్ల పాకిస్థానీ రూపాయలు (సుమారు 9 బిలియన్ డాలర్లు) కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈ కేటాయింపులు 2.12 లక్షల కోట్ల రూపాయలు (సుమారు 7.44 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. భారత పాలిత కశ్మీర్‌లో 26 మంది హిందూ యాత్రికుల మృతికి కారణమైన ఉగ్రదాడి అనంతరం, రెండు అణ్వస్త్ర దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు చోటుచేసుకున్నాయి. మే ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఇంకా చల్లారలేదు.ఈ నేపథ్యంలో దేశ రక్షణకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ స్పష్టం చేశారు. అయితే, మొత్తం ప్రజా వ్యయాన్ని 7 శాతం తగ్గించి 17.57 లక్షల కోట్ల రూపాయలకు (సుమారు 62 బిలియన్ డాలర్లు) పరిమితం చేసినప్పటికీ, రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. పర్యావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పాకిస్థాన్, విద్య, వ్యవసాయం, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్ట నివారణ చర్యల కంటే రక్షణ రంగానికే అధిక నిధులు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వ్యయ పెంపునకు గల వ్యూహాత్మక కారణాలను వివరించారు. "సాంప్రదాయ యుద్ధంలో భారత్‌ను ఓడించిన తర్వాత, ఇప్పుడు ఆర్థిక రంగంలో కూడా మనం వారిని అధిగమించాలి. కేవలం సైనికంగానే కాకుండా, ఆర్థికంగా కూడా పాకిస్థాన్ ముందుకు సాగాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇటీవలి సంక్షోభాల సమయంలో, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ఘటనలో పాకిస్థాన్ సైనిక దళాల సన్నద్ధత, ప్రతిస్పందన సామర్థ్యంలోని లోపాలు బహిర్గతమయ్యాయని తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాన్ని పునరుద్ధరించుకోవడానికి, దేశీయంగా సాయుధ బలగాలపై విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ బడ్జెట్ పెంపు ఒక రక్షణ వ్యూహంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడ ుతున్నారు.అయితే, రక్షణ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయం మరింత భారం మోపుతుందని, కీలకమైన పౌర రంగాల నుంచి నిధులను పక్కదారి పట్టిస్తుందని వారు ఆరోపిస్తున్నారు.

# నన్ను కొడతారు బెయిల్ ఇవ్వండి జర్నలిస్టు పిటిషన్

అమరావతి రాజధానిలో నివసించే మహిళలపై అవాకులు, చవాకులు పేలిన సీనియర్ జర్నలిస్టు ఆర్ వీవీ కృష్ణంరాజుపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు కేసులు నమోదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ.. కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పోలీసులు కేసు పెట్టారు. అమరావతి మహిళలను 'ఆ తరహా' మహిళలతో పోల్చడాన్ని సహించలేకపోతున్న మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నారు. సాక్షి కార్యాలయాల వద్ద ధర్నాలు, నిరసనలు కూడా వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో పోలీసులు కూడా ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఇప్పటికే యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేశారు. జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ-1గా ఉన్న కృష్ణంరాజు కోసం వెతుకుతున్నారు. విజయవాడ స్థానికుడైన కృష్ణంరాజు.. ఈ కేసు నమోదైన వెంటనే ఇంటికి తాళం వేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీంతో ఆయన కోసం పోలీసులు హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీలోనూ వెతుకు తున్నట్టు సమాచారం .ఇదిలావుంటే.. అజ్ఞాతంలో ఉన్న కృష్ణంరాజు తనకు ముందస్తు బెయిల్ కావాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు లో పిటిషన్ వేశారు. తనను పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు రక్షణ కల్పించాలని ఆయన కోర్టును వేడుకున్నారు. తనను అరెస్టు చేస్తే.. కొట్టడంతోపాటు.. చిత్రహింసలు కూడా పెడతారని ఆయన పేర్కొన్నారు. రౌడీషీట్ కూడా ఓపెన్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని.. తాను అంత పెద్ద తప్పు ఏమీ చేయలేదన్నారు.ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని మాత్రమే తాను ఉటంకించానని కృష్ణంరాజు తన పిటిషన్‌లో



పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ.. మంగళవారం పొద్దుపోయాక.. హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాను విచారణకు సహకరిస్తానని చెప్పారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టనున్నారు. ఇదిలావుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు గగ్గోలు పెడుతున్నా.. తమను తీవ్రంగా అవమానించారని చెబుతున్నా.. కృష్ణంరాజు మాత్రం కరగలేదు .నేరుగా 'క్షమాపణలు' కూడా కోరకపోవడం గమనార్హం. పైగా ఆయన అజ్ఞాతం నుంచే ఓ వీడియో విడుదల చేశారు. దీనిలో తను చేసిన వ్యాఖ్యలను మరింత సమర్థించుకునే ప్రయత్నం చేశారు. దీనిపై కూడా ప్రభుత్వం, మహిళలు ఆగ్రహంతో ఉన్నారు. మరి హైకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందో చూడాలి.

# తల్లికి వందనం: జూన్ 12 వైసీపీకి సంబరాలే !




ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజున వెన్నుపోటు దినం అని నిరసనలు చేపట్టిన వైసీపీ.. అసలు ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన రోజున మాత్రం సంబరాలు చేసుకోబోతోంది. ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన తల్లికి వందనం పథకాన్ని గురువారమే అమలు చేయబోతున్నారు. ఏపీలో ఉన్న పిల్లందరికీ..తలా పదిహేను వేల రూపాయలు అకౌంట్లలో జమ చేయబోతున్నారు. మొత్తం ఎనిమిదిన్నర వేల కోట్ల రూపాయలకుపైగా జమ చేయబోతున్నారు.ఈ పథకాన్ని అమలు చేయలేదని వైసీపీ విమర్శలు చేస్తోంది. పిల్లలను మోసం చేశారని అంటోంది. చాలా కాలంగా ట్రోల్ చేస్తోంది. స్కూల్ ప్రారంభమయ్యే రోజునే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. స్కూల్స్ కూడా ప్రారంభం కానుండటంతో ప్రభుత్వం నిధుల సమీకరణ చేసి వారి ఖాతాల్లో జమ చేస్తోంది. గత ప్రభుత్వం పదమూడు వేల రూపాయలు ఇచ్చేది. కానీ ప్రచారం మాత్రం పదిహేను వేలు దగ్గర ఉండేది. ఎంత మంది పిల్లలు ఉన్నా కుటుంబంలో ఒక్కరికే ఇచ్చేవారు. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తున్నారు.గతంలో యాభైశాతం మంది విద్యార్థులకే పదమూడు వేలు ఇచ్చేవారు. ఇప్పుడు 93 శాతం మందికి దాదాపుగా 68 లక్షల మందికి ఇస్తున్నారు. మిగిలిన ఏడు శాతం పిల్లలు అత్యంత ధనవంతులు.. లగ్జరీ స్కూళ్లలో చదువుతున్న వారు. వారికి వర్తింప చేయడం లేదు. ఈ పథకం అందుకోనున్న పిల్లలలో వైసీపీ కార్యకర్తలు, నేతల పిల్లలు కూడా ఉంటారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా డబ్బులు జమ చేస్తూండటం వారిని కూడా సంతోషపరచనుంది. అందుకే కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన రోజున వైసీపీ కూడా సంబరాలే జరుపుకోనుంది.

# గంజాయి వివాదంలో చిక్కుకున్న సింగర్ మంగ్లీ

## మంగ్లీపై కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్:జూన్ 11:** ప్రముఖ సింగర్ మంగ్లీ పుట్టి రోజు వేడుకల్లో గంజాయి కలకలం రేగింది. ఈ వేడుక ల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్నిపోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీకి హాజరైన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం.సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు జూన్ 10 పదవ తేదీ మంగళవారం నిర్వహి ంచగా.. అదే మంగళవారం సాయంత్రం ఆమె చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో బర్త్ డే పార్టీని ఇచ్చింది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినీ ఇండస్ట్రీకి చెందిన వారు మొత్తం 48 మంది వరకు ఈ పార్టీకి హాజరు అయ్యారని తెలుస్తోంది. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈ రిసార్టు పై అర్ధరాత్రి రెండు గంటల తరువాత ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ నిర్ధరణ అయింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్, సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.గంజాయి తీసుకుంటూ దామోదర్ అనే వ్యక్తి పట్టుబడినట్లుగా తెలుస్తోంది. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీని నిర్వహించడం.. .దీంతోపాటు గంజాయి, విదేశీ మద్యం, దొరకడంతో ఫోక్ సింగర్ మంగ్లీ, త్రిపురా రిసార్ట్ జిఎం శివరామకృష్ణ ల పై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా డీజేప్లే చేసినందుకు డిజేను పోలీసులు సీజ్ చేశారు.



# హలం పట్టి పొలం దున్నిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులందరికీ సమృద్ధి, శ్రేయస్సు కలగాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.బుధవారం బిక్కవోలు మండలం తొస్సిపూడిలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, పొలం దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.కాగా పెదపూడి మండలం చింతపల్లి ముత్యాలమ్మ తల్లిని, అనపర్తి శివారు కొత్తూరులో శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 16 వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారిని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),కర్రి వెంకటరామారెడ్డి,ఓగిరెడ్డి సత్తిబాబు,పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పరామర్శించిన మధుయాష్కీ గౌడ్



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, నమస్తే తెలంగాణ ఎల్బీనగర్ ఇన్చార్జి మేకల సత్యనా రాయణ గారికి ఇటీవల హార్ట్ సర్జరీ జరిగి.. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గారు ఈ రోజు కొత్తపేట కమర్షియల్ టాక్స్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.నాగోల్ ఈనాడు రిపోర్టర్ మేకల గణేష్ గారి సతీమణి ప్రేమలత గారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మధుయాష్కీ గౌడ్ గారు ఈరోజు కొత్తపేట డివిజన్ నాగేశ్వరరావు కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మరణానికి గల కారణాలను తెలుసుకొని .. గణేష్ కు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ గారు, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ గారు, బుడ్డ సత్యనారాయణ గారు, కృష్ణా రెడ్డి, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు జగన్, భారతి క్షమాపణ చెప్పాలి: అనిత



AP: పొదిలి పర్యటనలో జరిగిన రాళ్లదాడితో మళ్లీ జగన్ మార్క్ అరాచకం బయటపడిందంటూ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వైసీపీ గూండాలు మహిళలు, పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. వాళ్లే ఘర్షణలు సృష్టించి శాంతిభద్రతల సమస్య అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. కొమ్మినేని, కృష్ణంరాజు వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళలు ఆవేదనలో ఉన్నారు. మహిళలకు జగన్, భారతి క్షమాపణలు చెప్పాలి' అని అనిత డిమాండ్ చేశారు.

# PSR ఆంజనేయులుకు మధ్యంతర బెయిల్

AP: ఐపీఎస్ అధికారి PSR ఆంజనేయులుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యం కారణంగా 14 రోజుల పాటు బెయిల్ ఇచ్చింది. హైబీపీ, గుండె సంబంధిత సమస్యలతో PSR బాధ పడుతున్నట్లు కుటుంబసభ్యులు కోర్టుకు తెలిపారు. ఆయన తరపు లాయర్లు ఇందుకు సంబంధించిన రిపోర్టులను కోర్టుకు సమర్పించారు. బెయిల్ రావడంతో PSRను హైదరాబాద్కు తరలిస్తున్నారు.



# పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి సత్కారం



**తెలుగు - వెలుగు , తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** పునః నిర్మాణం జరిగిన గొల్లల మామిడాడ శ్రీ భ్రమరాంభిక సమేత భీమేశ్వరమస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రారంభించారు. బుధవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డివిఆర్‌ఏ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిడం జరిగింది.ఈ సందర్భంగా పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సన్మానించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జుత్తుక కృష్ణ సూర్య కుమారి,శివరామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోకిలలో తుల్జా భవాని హోటల్‌ను ప్రారంభించిన

# చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



**తెలుగు వెలుగు జూన్ 11:** శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో బుధవారం తుల్జా భవాని హోటల్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఫుడ్ లవర్స్ కు మోకిల అడ్డాగా మారిం దన్నారు. అద్భుతమైన రుచులతో అన్ని రకాల టిఫిన్స్ లను అందిస్తుందని చెప్పారు. హోటల్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ ను ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ కు భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. హోటల్ ను ప్రారంభించిన భీమ్ భరత్ ను హోటల్ యజమాని కిషన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. హోటల్ యజమాని కిషన్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్, శంకర్‌పల్లి పట్టణాలకు సమీపంలో మోకిల ఉండటంతో పాటుగా ఈ ప్రాంతం నుంచి హైదరా బాదుకు తరచుగా విద్యార్థులు, వ్యాపారవేత్తలు ప్రయాణిస్తుంటారు. చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల ప్రజలు, ఆహార ప్రియులు తమ అభిమాన బిర్యానీని తమకు దగ్గర్లోనే ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మోకిలా తండా మాజీ సర్పంచ్ నీలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దేవల నాయక్, అశోక్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

## అమ్మ మాటఅంగన్ వాడి బాట.

**తెలుగు వెలుగు న్యూస్ 11.** రాజన్నసిరిసిల్ల జిల్లా "మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలోఅమ్మ మాటఅంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మములో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని మరియు ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవేటుబడులకు ధీటుగాపూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూని ఫాములు మరియు ఆట వస్తువులు ఫర్నిచరు, మ్యాట్లు,ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు .అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు త్రాగునీరు ,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి




వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను కొట్టారు. ఈ కార్యక్రమంలో సిడిపివో సౌందర్య,సూపర్ వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

## సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ

కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కొందుర్గు మండలం తంగళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందజేత పాల్గొన్న యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గౌడ్,ఎక్స్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్,ఎస్సీ సెల్ చైర్మన్ నరేందర్ కొందుర్గు మండలం పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గౌడ్, ఎక్స్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం అందజేశామని తెలిపారు. మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా సంవత్సరం లోపే డబుల్ బెడ్ రూమ్ల ఇల్లు ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వారం రోజులలోపు బేస్మెంట్ ప్రక్రియ



ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు మెంబర్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# చింతకుంటపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా

## డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందచేసిన గ్రామ యువకులు



చింతకుంటపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 98లో 3ఎకరాల ప్రభుత్వ భూమి (పలుగు) కొందరు వారి స్వార్థం స్వలాభం కోసం ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వారితో ఒప్పందం చేసుకొని దర్జాగా 10రోజుల క్రితం ఫెన్సింగ్ వేసి ఇవ్వడం జరిగిందనీ మండల డిప్యూటీ తహసిల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చుట్టు పక్కల రైతులను అడగగా ఇదంతా గ్రామానికి చెందిన నాయకుడు చేసాడని తెలిపారు, రైతు లు వారిని అడ్డుకోవడాని వెళ్తే వారిని నీ భూమి నా రికార్డు లో ఉంది మీరు ఈ విషయం లో జ్యోక్యం చేసుకుంటే మీకు ఆ భూమి మీకు చెయ్యము అని భయపెట్టారు అని రైతులు తెలిపారు, ఈ విషయం ఆలస్యంగా గ్రామస్తుల ద్రుష్టి కి వచ్చింది, అక్కడికి గ్రామ యువకులు వెళ్లి చూడగా పెన్సింగ్ వేసి ఉండడం తో యువకులు కేశంపేట తహాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ తహసిల్దార్ కు యువకులు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది దయచేసి ఆ భూమిని కాపడాలని మరియు వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని యువకులు వినతి పత్రం అందచేశారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ

తను పుట్టిన సొంత ఊరిలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చర్లఅంతి రెడ్డి గూడ, వీర్లపల్లి గ్రామంలో పండగ వాతావరణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఊరి పేదలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. బుధవారం నందిగామ మండలం చర్ల అంతిరెడ్డిగూడ, వీర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్, మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, హౌసింగ్ పిడి సిడి నాయక్ ,వీర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రాములమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, యూత్ కాంగ్రెస్ వెంకటచారి.మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,



చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, కావలి కృష్ణ,అన్వర్ , సి మల్లేష్, సీతారాం,ప్రభు, ప్రభాకర్, మంకాల శ్రీశైలం, గుండాల వేణుగోపాల్,ఆవులశివ, సట్టి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జి నవీన్ గౌడ్, బుగ్గ నర్సింలు, బుగ్గ శ్రవణ్, సాములయ్య,ఈదులపల్లి సర్పంచ్ రాజు, సాలయ్య,గడ్డం జంగయ్య, చీకూర్తిదర్శన్, శేఖర్ రెడ్డి తదితరలన్నారు..

## కుసుమ కుమారుని కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కే జి ఎఫ్ (కమ్మ గ్లోబల్ ఫెడరేషన్) జాతీయ అధ్యక్షుడు కుసుమకుమార్ ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు.

## గణేష్ నగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గణేష్ నగర్ లో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో మంజీర వాటర్ ప్రెజర్ తక్కువరావడంతో త్రాగు నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ లోని మహిళలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గణేష్ నగర్ లో త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జల మండలి వారు కాలనీకి వచ్చి సమస్యను పరిశీలించి ప్రెజర్ ఎక్కువ వచ్చేలా చేస్తారని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గణేష్ నగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన వల్లంపల్లి ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న కొరిక

**వల్లంపల్లి గ్రామంలోనీ కాకతీయ కెనాల్ పై 2 కోట్ల 50 లక్షలతో నిర్మించి బ్రిడ్జి నీ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**తెలుగు వెలుగు న్యూస్ 11.** మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా బ్రిడ్జి నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గ్రామంలోనీ కాకతీయ కెనాల్ పై 2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి నీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుదవారం ప్రారంభం చేశారు. సుదీర్ఘంగా వల్లంపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న నూతన బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## కేసీఆర్‌ని కలిసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**కేసీఆర్ గారిని బద్నామ్ చేయాలనే**

**ప్రయత్నమే ఈ కాంగ్రెస్ కాళేశ్వరం కమిషన్**



ఈ ప్రభుత్వం కేసీఆర్ గారి పట్ల వ్యవహారిస్తున్న తీరుని తెలంగాణ సమాజం గమనిస్తుంది సరైన సమయం కోసం ప్రజలు వేచి చూస్తున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగంగా బీఆర్కే భవన్ కు హాజరైన మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కేసీఆర్ ని కలిశారు. తెలంగాణ రాష్టాన్ని సాధించిపెట్టిన మీపట్ల రేవంత్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహారిస్తున్న తీరును తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుందని,తెలంగాణ ప్రజలు సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని ఆ సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాడనికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ తో కలిసిన సందర్బంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

## రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామికి మాల మహానాడు షాద్‌నగర్ నాయకుల శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మాల మహానాడు నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ మాల మహానాడు అధ్యక్షులు బుచ్చన్న, రామ్మూర్తి, మేస్త్రి రాంచందర్, రఘురామ్, విష్ణుమూర్తి, బాలరాజ్, చటాన్‌పల్లి మహేష్ పాల్గొని నూతన మంత్రినీ అభినందించారు. మాల సమాజానికి మంత్రిగా అవకాశం కల్పించడం మంచి విషయమని కాంగ్రెస్ ప్రభుత్వానికి సైతం వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్ కే క్రాంతి కుమార్ ఎంపీటీసీ హజ్జు తదితరులు కలవడం జరిగిందని మహేష్ మాల తెలిపారు.

# కిరాణం తీసుకునే లోపే బండి కొట్టేశాడు

**బైకు ఎలా దొంగిలించాడో ఈ వీడియో చూస్తే షాక్**

**వామ్మో వీడు మామూలోడు కాదు - నిర్లక్ష్యానికి నిండు పరిహారం**




దొంగల చాతుర్యం అనుకోవాలా బాధితుల నిర్లక్ష్యం అనుకోవాలి తెలియలేదు కానీ అందరూ చూస్తుండగానే క్షణాల్లో ఓ స్కూటీని దొంగ చాకచక్యంగా దొంగిలించాడు. అతడు దొంగిలించిన స్టైల్ చూస్తే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుంది. షాద్ నగర్ పట్టణంలోని పరమేశ్వర థియేటర్ రోడ్డులో రెహ్మాన్ షోరూం ఎదురుగా సంధ్యా కిరాణా షాప్ లో కిరాణా సరుకులు కొంటున్న యువకుడు కిరాణా కొట్టు ముందు కొద్దిసేపు స్కూటీ ఆపి సామాన్లు తీసుకుంటుండగా ఓ వ్యక్తి ఆ స్కూటీకి తాళం చూసి రెండు చక్కర్లు కొట్టి మూడో చక్కర్ లో దర్జాగా స్కూటీ పై ఎక్కి బాలాజీ స్వీట్ హౌస్ గల్లి నుంచి పరారయ్యాడు. వీడు మామూలోడు కాదు క్షణాల వ్యవధిలో బైకును అపహరించి తీసుకోవడంతో ఇప్పుడు బైకు కోల్పోయిన బాధితుడు లబోదిబోమంటున్నాడు. వీలైనంతవరకు ఈ వీడియో పోస్ట్ చేసి స్కూటీ దొరికే వరకు అందరికీ షేర్ చేయండి. ప్రజలు కూడా తమ వాహనాలను పార్కు చేశాక తాళం చెవులు దానికి పెట్టకుండా జాగ్రత్తగా లాక్ చేసిన తర్వాత వెళ్లిపోవాలి. నిర్లక్ష్యానికి నిండు పరిహారం చెల్లించుకున్నట్టు ఉన్న ఈ సంఘటన చూసి మారాలి..

# పేదల ఆరోగ్యమే ప్రధానం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



పేదల ఆరోగ్యమే తమ ప్రభుత్వానికి ప్రధానమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామ నివాసులు బార్ధ శ్రీనివాస్ రెడ్డి పెద్దకొడుకు బార్ధ రాజేందర్ రెడ్డి కూతురు ఆరోగ్య నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో వైద్యము నిమిత్తం నాలుగు లక్షల ఎల్ఓసి అందచేసిన షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ ఎంపీటీసీ మామిడి పల్లి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, శేఖర్ గౌడ్ అన్నారం రాములు యాదవ్ పాల్గొన్నారు..

# దిగ్బంధనంలో బీఆర్కే భవన్

**భారీగా పోలీసులు మోహరింపు అన్ని రోడ్లను బ్లాక్ చేసిన పోలీసులు**

**కార్యకర్తలకు ఎక్కడికక్కడ అడ్డుకట్ట**



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్కే భవన్‌ను పోలీసులు దిగ్బంధనం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నుండి కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నారు. బీఆర్కే భవన్‌కు వచ్చే మూడు మార్గాలను పూర్తిగా మూసివేశారు. బీఆర్కే భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. కేసీఆర్‌కు మద్దతుగా రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివస్తున్నారు. వచ్చిన కార్యకర్తలు ఎవరిని కూడా లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు. సర్కార్ వందల సంఖ్యలో పోలీసులు మోహరించి ఇక్కడ యుద్ధ వాతావరణ సృష్టిస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పోలీసుల తీరుపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

# దుర్గమ్మ తల్లిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే "సత్తి" దంపతులు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**



జ్యేష్ఠ, ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రైతులకు శుభం కలగాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు మాజీ ఎమ్మెల్యే సత్తి తెలిపారు.ఏరువాక పౌర్ణమి రైతుల పండుగగా ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు.భగవంతుని ఆశీస్సులతో మంచి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు ఆకాంక్షించారు.

# ఏరువాక సాగాలి మంచిగా పంటలు పండాలి



షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, స్వగృహంలో పశు వులకు పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఏరువాకతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచిగా పంటలు పండాలని రైతుల కష్టాలు తీరాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని వేద పండితులతో కలిసి పశువులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన స్వగృహంలో పాడిపశువులకు కూడా పూజలు నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ..రెండు తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయం సుభిక్షంగా సాగాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆవేదన చెందారు. సమాజంలో వ్యవసా యం చేసే వారికి ప్రోత్సాహం కరువై తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో భూముల క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యవసాయం చేసే కన్నా రియల్ ఎస్టేట్ నిన్న అన్నట్లుగా ఎందరో ప్రవర్తిస్తున్నారని ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాదగంటికలు మోగించడమేనని అన్నారు. భవిష్యత్తు తరాలకు వ్యవసాయ భూమి లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికే 40 శాతం భూమి రియల్ ఎస్టేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని ఉన్న 60% భూముల్లో అడవులు జలవనరులు కొండలు గుట్టలు మిగిలాయని అవి కూడా నాశనం అయ్యే విధంగా తెలంగాణలో ఎక్కువగా రియల్ వ్యాపారం జరుగుతుందని ఆందోళన చెందారు. వ్యవసాయానికి తక్కువ ప్రాధాన్యత రియల్ ఎస్టేట్ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఇలాంటి సంక్షోభ పరిస్థితి ఎదుర్కొంటున్నామని అన్నారు. కష్టపడి పని చేసే రైతులకు ప్రోత్సాహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సాయిశ్వర్ రెడ్డి పలబట్ల బాలరాజు మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన

**రాజకీయ కుట్రలో భాగమే కెసిఆర్ పై విచారణ - షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్**

**ప్రాజెక్టులపై రేవంత్ సర్కారుకు సోయిలేదు - మా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఎప్పుడో బాగుపడేది**

**యువనేత వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు**



రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి రియల్ ఎస్టేట్ మాఫియా అంతటా పాలన సాగిస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిఆర్ఎస్ యువనాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కుట్రలో భాగంగానే కాళేశ్వరం విచారణ చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన జాతిపిత కెసిఆర్ ను విచారణకు తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తెచ్చినందుక లేక ఇన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకువచ్చినందుకు కెసిఆర్ ను విచారణ పేరిట వేధించడం అని ప్రశ్నించారు. మా పాలమూరు ఉమ్మడి జిల్లాలో లేబర్ ఎక్కడో ముంబాయి ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనులు చేసుకునేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీహార్ జార?ండ్ ఉత్తరప్రదేశ్ ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది లేబర్లు ఇప్పుడు తెలంగాణలో పనులు చేసుకుంటున్నారని ఇదంతా కెసిఆర్ పుణ్యం కాదా అని ప్రశ్నించారు. అలాంటి మహోన్నత వ్యక్తిని విచారణల పేరిట ఇలా పిలిపించడం ఎంతో బాధాకరమని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం నడిచినన్ని రోజులే అభివృద్ధి పథకాలు, పాలమూరు ప్రాజెక్టు పనులు జరిగాయని ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో ఇక పనులు సాగలేదని యంత్రాలు కూడా తుప్పు పట్టి పోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన కొనసాగుతుందని పాలమూరు ప్రాజెక్టు పనులు రేవంత్ రెడ్డి చేపట్టినట్టయితే తమ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు జరిగి ఉండేదని అన్నారు. సాగునీటి వనరుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేయడం లేదని వీటిని వదిలేసి లకచర్ల భూములు లాక్కోవడం, అక్రమంగా విత్తనాల కంపెనీల కోసం ప్రభుత్వం కృషి చేయడం లాంటి సంఘటనలు రాష్ట్రంలో ప్రజలను ఆందోళన గురిచేస్తున్నాయని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులే కాదు మామూలు ప్రజలు కూడా బతకలేని పరిస్థితికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంతమంది రేవంత్ రెడ్డిలు వచ్చిన కెసిఆర్ ను ఏమి చేయలేరని రవీందర్ యాదవ్ హెచ్చరించారు..

# మా పల్లెలో గోపాలుడు

**పల్లె సేవకు ప్రాణం పోస్తున్న గోపాల్ రెడ్డి - అయ్యవారిపల్లి నుంచి మక్త కు సొంత ఖర్చుతో రహదారి..**

**సమాజ సేవలో నిరంతరం ముందడుగు - విద్యార్థులకు, నిరుపేదలకు సహకారం..**

**గ్రామీణ రహదారుల పునరుద్ధరణ - పల్లెజీవుల అభినందనలు అందుకుంటున్న గోపాల్ రెడ్డి**




ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూసే అలవాటు లేదు.. సమస్య ముందుంటే జాప్యం చేసే ప్రశ్న లేదు.. తానే స్వయంగా నడుం బిగిస్తాడు.. తన ఆర్థిక శక్తిని ఉపయోగించి అందినంత సమయం అందిస్తాడు.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సేవలో తనదైన ముద్ర వేసి "మాపల్లెలో గోపాలుడు".. అని ప్రతి ఒక్కరి చేత అనిపించుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నాడు కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి. తాజాగా అస్తవ్యస్తంగా మారిన అయ్యవారిపల్లి నుంచి లాల్ సింగ్ తండా మీదుగా మక్త గ్రామానికి వెళ్లే రహదారిని బాగు చేసి మరోసారి ఆయా గ్రామాల ప్రజల ఆశీస్సులు, అభినందనలు అందుకున్నాడు. ఒక్కసారి అతని సేవా కార్యక్రమాల గురించి చెప్పుకుంటే..

**సేవల వైపు అడుగులు..**

సాధారణంగా కాంట్రాక్టర్లు అన్నగారి డబ్బులు దండుకుంటారు అనే అపప్రధ చాలామంది విషయంలో ఉంది. కానీ గోపాల్ రెడ్డి మాత్రం ఇందుకు భిన్నం.. ఒక వైపు తన వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల వైపు ముందుకు సాగుతాడు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల రహదారులు అస్తవ్యస్తంగా ఉండి గ్రామీణ ప్రాంతాల ప్రజలు పడే ఇబ్బందులను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారం వైపు అడుగులు వేస్తుంటాడు. అంతేకాకుండా విద్యార్థులకు చదువులకు సాయం, నిరుపేదలకు సమస్యల నివారణకు సాయం, అనారోగ్య పరిస్థితులతో ఉన్నవారికి ఆర్థిక సాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక చేయూత.. ఇలా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నాడు అయ్యవారిపల్లికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గోటిక గోపాల్ రెడ్డి. ఎప్పుడు ఎవరు కష్టాలలో ఉన్న తానున్నానంటూ తన వంతు సాయం అందించడం ద్వారా అందరివాడు అనిపించుకుంటూ అభినందనలతో ముందుకు సాగుతున్నాడు.

**పల్లెకు చేయూత..**

ఇక వర్తమానంలోకి వస్తే అయ్యవారిపల్లి నుంచి లాల్ సింగ్ తండా మీదుగా మక్త గ్రామానికి వెళ్లే రహదారి అత్యంత అధ్వానంగా మారింది. ఈ రహదారికి సరైన మరమ్మతులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ మార్గంలో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ రహదారిని బాగు చేసి గ్రామీణ ప్రజల ఇబ్బందులు నివారించాలని సంకల్పించాడు గోపాల్ రెడ్డి. ఇందులో భాగంగా తన సొంత వాహనం ద్వారా మొరం ఈ రహదారిపై పోయించి జెసిబి ద్వారా రహదారిని బాగు చేయించి వాహనదారులు, పాదాచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించాడు. అసలే వర్షాకాలం ప్రవేశించడంతో భారీ వర్షాలకు రహదారులు మరింత దెబ్బతినే అవకాశం ఉంది. భారీగా వర్షాలు పడితే ఈ రహదారిపై ప్రయాణమై నరకం అవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని వర్షాలకు ఉండే ఈ రహదారి ని దారిలో పెట్టి గ్రామస్తుల అభినందనలు అందుకుంటున్నాడు గోపాల్ రెడ్డి.రోడ్డును సౌకర్యవంతంగా చేసినందుకు చుట్టుపక్కల గ్రామస్తులు కూడా గోపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు తప్పనిసరిగా చేస్తానని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని అంటున్నాడు యువ నాయకుడు..

# బీఆర్కే భవన్‌కు చేరుకున్న కేసీఆర్

**బీఆర్కే భవన్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



కేటీఆర్ తో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగాంగ బీఆర్కే భవన్ కు మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ గారికి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ గారికి సంఘీభావంగా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపిలు బీఆర్ఎస్ శ్రేణులతో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్కే భవన్ చేరుకున్నారు.కేటీఆర్ తో పాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా పాల్గొన్నారు..

# భక్తులతో కిటకిటలాడిన స్వయంభు మానస దేవి ఆలయం

### కోరికలు నెరవేరాలంటూ ముడుపులు కట్టిన భక్తులు





**గన్నేరువరం, జూన్ 11**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖసింపేట గ్రామంలో పవిత్రమైన ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వయంభు మనసా దేవి అమ్మవారి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణభారత దేశంలో మొదటిది భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ స్వయంభూ మానస దేవి మహా క్షేత్రం. మరొకటి హరిద్వార్-రెండవది మానస దేవి ఆలయం ఉంది. ఖసింపేట గ్రామంలో కొలువై ఉంది. రైతు వ్యవసాయ పొలంలో స్వయంభుగా వెలసిన అమ్మవారు. అరుదైన ఆలయాలో మనసా దేవి ఆలయం ఒకటి.వీరభద్ర స్వామి ఆలయం పుననీ ర్మాణలో భాగంగా లక్ష్మీదేవి అమ్మవారు, మానస దేవి అమ్మవారు కనబడడం జరిగింది. చుట్టూ ప్రకృతి సోయగాల మధ్య పల్లె పకృతి అందాలలో చుట్టూ పచ్చని చెట్ల మధ్యన ప్రశాంతమైన వాతావరణంలో.ఇక్కడ అమ్మవారితో పాటు అపురూప లక్ష్మి,సీతారామ లక్ష్మణ,ఏకశిలా ఆంజనేయ, వీరభద్ర స్వామి,గణపతి దేవాలయం,108 నాగ విగ్రహాలతో కొలువై ఉన్న శివలింగాలు కోనేరులో ఉన్నాయి. వారు మనసులో కోరిన కోరికలు ఫలించాలని నిత్యం 108 నాగ విగ్రహాలకు గుండంలోని నీటితో అభిషేకం భక్తులు చేస్తూ ఉంటారు. భక్తులు కోరి నా కోరికలు నెరవేరాలని ముడుపులు ఏకశిలా ధ్వజస్తంభానికి కడతారు. నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది ఈ దేవాలయం.ఇక్కడ నిత్యం అన్నదాన కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిత్యం అన్న ప్రసాదాలను స్వీకరిస్తూ ఉంటారు. మానసా దేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి, ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్నాథ్ శర్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణభగవాన్ పూజా సత్సంగం కార్యక్రమం

**త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానంలో క్షర అక్షర పురుషోత్తమ వివరం తెలుసుకొని ఆచరించాలి**

**ప్రతి ఇందువు ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలి**

**ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి, జూన్ 11**

త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యులు హిందూ శివ నారాయణ సింగ్, హిందూ రేవతి వరంగల్ పోచం మైదాన్ పరిధిలోని దేశాయిపేట స్వగృహంలో శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి 101 దైవ గ్రంథాలు జ్ఞానము ప్రతి మానవుడు తెలుసుకొని దైవ జ్ఞానాన్ని ఆచరించి ప్రతి మనిషికి చివరి గమ్యమైనటువంటి మోక్షాన్ని పొందాలని తెలియజేస్తూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుందనీ ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో శ్రీకృష్ణ భగవాన్ వారి పూజ సత్సంగం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల,గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్,రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, తనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, భక్తులు దైవజ్ఞాన శ్రీ కృష్ణ భగవాన్ పూజ సత్సంగ కార్యక్రమములో పాల్గొన్నారు

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే

పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని,



చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు.

## డ్రంక్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి, జూన్ 11**

బుధవారం నాడు జాతీయ రహదారి సిద్దిపేట రోడ్డు ఎస్ బి ఐ బ్యాంక్ ముందు సాయంత్రం వాహన తనిఖీలు, డ్రంక్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిప వద్దని తెలిపారు.వాహనాలు నడిపే వాహన దారులు వారి బండి రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉండేటట్టు చూసుకోవాలని హెల్మెట్ దరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించటం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. పెండింగ్ చాలాన్లు తనిఖీ చేశారు. డ్రంక్ డ్రైవ్ లో పట్టు బడిన వారిని కేసు బుక్ చేశారు. లైసెన్స్ లేని వాళ్ళు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీస్కుంటామని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి తండ్రుల మీద చర్యలు తీస్కుంటామని అన్నారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ విఠల్ రావు, కానిస్టేబుల్ లు భాస్కర్ రెడ్డి, సుమన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..
# ముగ్గురు యువకుల మృతి

**నలుగురికి తీవ్ర గాయాలు.. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఘటన**

**యాచారం, మూసాపేట, జూన్ 11:**

స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన యువకులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రా వెల్స్ బస్సు ఢీకొనడంతో ముగ్గురు మరణించగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన వాస సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్, శివకుమార్‌గౌడ్, సాయికుమార్, మేకల సందీప్, శివకుమార్ స్నేహితులు, దాయాదులు. వీరంతా హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే, తమ స్నేహితుడు వాస శివకుమార్ పుట్టినరోజు వేడుకల కోసం వీరంతా మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ సమీపంలోని వైజాగ్‌కాలనీకి వెళ్లారు. వేడుకల అనంతరం తిరిగి వస్తుండగా అర్ధరాత్రి యాచారం మండలం మాల్ వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో కారులోని ఏడుగురిలో సాయితేజ(24), పవన్‌కుమార్ (26), రాఘవేందర్ (22) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఒకరైన పవన్ కుమార్(26)కు భార్య వరలక్ష్మి, కుమార్తె దీక్షిత(1), తల్లిదండ్రులు ఉన్నారు. కాంక్రీట్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసే పవనే ఆ కుటుంబానికి ఆధారం. పవన్ భార్య వరలక్ష్మి ప్రస్తుతం నిండు గర్భిణి. ఇక, సాయితేజ డ్రైవర్‌గా, రాఘవేందర్ కోళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు.

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది.పాత-కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు-మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతు న్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

# దండకారణ్యంలో తుపాకుల మోత

**- సూక్ష్మ జిల్లాలో ఎన్కౌంటర్ - ఇద్దరు మావోయిస్టులు మృతి**

**- మృతిచెందిన మావోయిస్టులలో ఒక మహిళ,ఒక పురుషుడు**

**- మృతిచెందిన మావోయిస్టు కమాండర్ బామన్ గ గుర్తింపు, మావోయిస్టు పై 5లక్షల రివార్డ్**

**చర్ల, జూన్ 11**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో కుకనార్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా, సుక్మా జిల్లాలోని కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుస్గున్న ప్రాంతంలో భద్రతా దళాలు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఎన్కౌంటర్ తర్వాత, ఒక మహిళా నక్సలైట్తో సహా ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలను సంఘటనా స్థలం నుండి భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. 2025 జూన్ 11 ఉదయం, నిషేధిత చట్టవిరుద్ధ సంస్థ సి పీ ఐ మావోయిస్టుల నక్సలైట్ క్యాడర్లు ఈ ప్రాంతంలో ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా కుకనార్ పోలీస్ స్టేషన్ ఫోర్స్ సుక్మా డి ఆర్ జి సంయుక్త పోలీసు బృందాన్ని శోధన ఆపరేషన్ కోసం పంపటం జరిగింది . ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి జరిగిన సెర్చ్ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు మావోయిస్టుల మధ్య అనేక సార్లు ఎదురుకాల్పులు జరిగాయి.ఎన్కౌంటర్ జరిగిన తర్వాత ప్రాథమిక గుర్తింపు ప్రకారం మరణించిన నక్సలైట్లలో ఒకరిని పెదరస్ ఎల్ ఓ ఎస్ (లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్) కమాండర్ బామన్గా గుర్తించారు, అతనికి ?5 లక్షల రివార్డు ప్రకటించారు. ఎన్కౌంటర్ తర్వాత స్వాధీనం చేసుకున్న మహిళా నక్సలైట్ మృతదేహాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్, 12 బోర్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రి



మరియు పేలుడు పదార్థాలను సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం చుట్టూ ఉన్న దట్టమైన అడవులను ఉపయోగించుకుని తప్పించుకున్న ఇతర నక్సలైట్ల కోసం వెతకడానికి అదనపు దళాలను మోహరించారు ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ ఆ ప్రాంతంలో జరుగుతోంది.

# ఘనంగా సిర్రాజుల జాతర

**- వర్షాలు కురిసి పంటలు పండాలని - అంటు వ్యాధులు రాకుండా చూడాలని**

**- మూడు రోజుల పాటు ఘనంగా జరిగిన సిర్రాజుల జాతర - ఇర్ప వంశీయుల ఆరాధ్య దైవం సీర్రాజు**

**చర్ల, జూన్ 11**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో మూడు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో సిర్రాజుల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇర్ప ఇంటి పేరుతో ఉన్న గిరిజనులు తమ ఆరాధ్య దైవంగా సిర్రాజును పూజిస్తారు. ప్రతీ యేటా జూన్ రెండో వారంలో ఈ జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఇర్ప వంశీయులు తెలిపారు. సిర్రాజుల జాతర జరిగే సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇర్ప ఇంటి పేరు ఉన్న వారు అందరూ కుటుంబ సమేతంగా వచ్చి ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. మొదటి రోజు గుట్ట గుహలో ఉన్న సిర్రాజును మేళతాళాలతో కొయ్యూరు గ్రామంలో ఉన్న ఆలయం వద్దకు తీసుకుని వస్తారు . అలా దేవరను తీసుకుని వచ్చే సమయంలో ఎదురు కోళ్లు నిర్వహిస్తారు. దేవర అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ పలువురు నేలపై పడుకుంటారు. పూనకం వచ్చిన భక్తులపై నుంచి నడుచుకుంటూ పోతారు.రెండు రోజుల పాటు ఆలయం వద్ద పూజలు నిర్వహించి మూడో రోజు మొక్కు బడులు చెల్లిస్తారు .జాతర అనంతరం సిర్రాజుకు గంగ స్నానం చేసి తిరిగి గుట్ట గుహకు చేర్చుతారు. వర్షాకాలంలో ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా చూడాలని ,వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని





,ఊరంతా శుభిక్షింగా ఉండాలని సిర్రాజుకు మూడు రోజుల పాటు పూజలు నిర్వహించారు.

# అమ్మమాట అంగన్వాడి బడిబాట

**రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత**

**చిగురు మామిడి, జూన్ 11**

రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో మూడవ సెంటర్లో గర్భిణీ బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీలత సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ప్రీ స్కూల్ మెటోరియల్,పుస్తకాలు,బొమ్మలు, డ్రాయింగ్ బుక్స్, పిల్లలు ఆడుకునే బొమ్మలు ఉన్నాయన్నారు.ఈకార్యక్రమాల నిర్వహించే విధానం గురించి అవగాహన కల్పించారు.పిల్లల మేధో వికాసం చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆట,పాటల కథల,గురించి తల్లులకు వివరించారు. రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించాలని తల్లులకు సూచించారు. అలాగే అంగన్వాడి సెంటర్లో ఎగ్



బిర్యాని కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కక్కర్ల శోభ, పెసరి రాజమణి, ఎలగందుల రాజమని, కిషోర్, పిల్లల తల్లిదండ్రులు ఆయాలు, ఆశాలు ,తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులకు సమతుల్యమైన ఆహారాన్ని అందించాలి

**ఏకాగ్రత,శారీరక,మానసిక,వికాసానికి తోడ్పడుతుంది**

**మండల విద్యాధికారి వి. పావని**

**చిగురుమామిడి, జూన్ 11**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమతులమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాధికారి శ్రీమతి వి. పావని అన్నారు. బుధవారం చిగురు మామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, కస్తూరిభా గాంధీ పాఠశాలలో శానిటేషన్ వర్కర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పావని ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో7 శారీరక, మానసిక వికాసానికి సమతుల ఆహారం అత్యవసరమని, దీంతోపాటు విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందించడానికి పరిశుభ్రమైన పోషకాహారం తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే పాఠశాల పరిశుభ్రతలో సానిటేషన్ వర్కర్లు చేయవలసినటువంటి పనులను సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి,జిల్లా రిసోర్స్ పర్సన్ లక్ష్మణ్ రావు, మండల రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.



# పూసుగుప్పలో ఆరోగ్య శిబిరం

**చర్ల, జూన్ 11**

చర్ల మండలంలో బుధవారం యం.సి.హెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ ఆధ్వర్యంలో పూసు



గుప్ప లో ఆరోగ్య శిబిరం నిర్వహిం చటం జరిగినది. అనంతరం పూసుగుప్ప అంగ న్వాడీ సెంటర్ లో జరుగుతున్న ఇమ్యూనిజేషన్ సెంటర్ ను సందర్శించి తగు సూచనలు చేయటం జరిగినది.ఈ నెల డెలివరీ డేట్ ఉన్న గర్భిణీ స్త్రీ లని సందర్శించి గవర్నమెంట్ హాస్పిటల్ లో సాధారణ డెలివరీ వలన వచ్చే ఉపయోగాలు వివరించి తగిన సలహాలు ఇవ్వటం జరిగినది. అనంతరం ప్రతి ఇంటిని సందర్శించి ఫ్రైడే డ్రై డే ప్రాముఖ్యతను వివరించటం జరిగినది.ప్రజలు దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగర్తలు తీసుకోవాలని తెలియ జేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్,యం.సి.హెచ్ స్టాఫ్ నర్స్ దీక్షిత హెల్త్అసిస్టెంట్ నరసింహారావు,అన సూర్య, ఆశ కార్యకర్త లావణ్య,తిరుపతమ్మ పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రారంభం ఎప్పుడు?

**చర్ల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు**

**చర్ల, జూన్ 11**



చర్ల మండలలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ నెలలో ప్రారంభిస్తారా లేదా అని బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ప్రభుత్వాని ప్రశ్నించారు. గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఏర్పాటు చేసిన పాఠశాల ఎప్పుడు ప్రారంభిస్తారు అని ఏప్రిల్ నెలలో నే పూర్తి చేయడం జరిగింది అని చెప్పారు. అన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసిన పాఠశాల ప్రారంభానికి నోచుకోకపోవడం విద్యార్థుల దురదృష్టమా ప్రభుత్వాం యొక్క నిర్లక్ష్యమా అని అన్నారు. ఏది ఏమైనా ఇక్కడ విద్యార్థులు నష్ట పోతున్నారు అని ఈ పాఠశాల పక్కన కోటి రూపాయల ఖర్చుతో గ్రంధాలయం నిర్మించారు మంత్రి గారు ప్రారంభించడం కూడా జరిగింది. అక్కడ గ్రంధాలయంలో పుస్తకాలు చదివే విద్యార్థులు కానీ ఇతరుల కానీ లేక వెల వెల పోతుంది అని అన్నారు .ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రారంభ జరిగితే ఆ విద్యార్థులతో గ్రంధాలయం కూడా కళ కళ లాడుంది అని కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కోరుతున్నాను అని అన్నారు . చర్ల మండలంలో అనేక భవనాలు కట్టి ప్రారంభానికి నోచుకోకపోవడం వలన వాటిలో జంతువులు చేరటం కొంతమంది ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు . ఈ పాఠశాలకు ఆ పరిస్థితి రాకుండా చూడాలని కోరటం జరిగింది.

# ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం



**చర్ల, జూన్ 11**

చర్ల మండలంలో బుధవారం హెూమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతమైన పుసుగుప్పలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ముప్పైమూడు మంది హెూమియోపతి వైద్య సేవలు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భగా డాక్టర్ పూజ మాట్లాడుతూ మారముల ప్రాంతమె నప్పటికీ ప్రజలు హెూమియోపతి వైద్యం మీద మక్కువ చూపటం సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేనటువంటి హెూమియో మందులు దీర్ఘకాలికే వ్యాధుల మీద ప్రభావం తంగా పనిచేస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలియజేశారు. ప్రాథమిక కేంద్రం కొయ్యూరులో అన్ని రకాల వ్యాధులకు హెూమియో మందులు ఉచితంగా ఇవ్వబడతాయి కనుక సమస్య ఉన్న వాళ్లు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ స్టంట్ నరసింహారావు, అనసూర్య,ఆశాకార్యకర్త లావణ్య,తిరుపతమ్మ పాల్గొన్నారు.

# హలం పట్టి.. పొలం దున్ని..

**ఏరువాక పున్నమిలో మంత్రి పొన్నం**

**హుస్నాబాద్ జూన్ 11:** మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం నాగలి పట్టి.. దుక్కి దున్ని విత్తనాలు వేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో ఏరువాక పున్నమి సందర్భంగా ఆయన రైతులతో కలిసి దుక్కి దున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వానాకాలంలో ఎక్కడా గుంట భూమి కూడా బీడు లేకుడా ఏదో ఒక రకమైన పంట వేయాలని రైతులకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో విత్తనాలు కొనుగోలు చేసుకోలేని రైతులు ఉంటే తన కార్యాలయంలో సంప్రదించాలన్ని, స్వయంగా విత్తనాలు కొనుగోలు చేసి, రైతులకు ఇస్తానని హామీ ఇచ్చారు.

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన అర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ది చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శు భ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తు న్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధిం చినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మురుగునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

**- గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామీని గ్రామాభివృద్ధికి జోడించాలి**



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

**- ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే**

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

**నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం**



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.



# నా భర్తకి నేను హీరోయిన్ అని తెలియదు

## అమలా పాల్

ప్రముఖ మలయాళం నటి అమలా పాల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. తన భర్త జగత్ దేసాయిని డేటింగ్ చేస్తున్న సమయంలో తాను ఒక నటినని అతనికి తెలియదని ఆమె చెప్పారు. ఇటీవల ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలా పాల్ ఈ విషయాన్ని మీడియాతో పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ, "మేము గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నాడు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను" అని అన్నారు. అయితే నేను గర్భవతిగా ఉన్న సమయంలో తానకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి అతను చాలా ఆశ్చర్యపోయాడు అంటూ అమలాపాల్ చెప్పుకోచ్చింది. దర్శకుడి విజయ్‌తో విడాకులు తీసుకున్న అనంతరం 2023లో జగత్ దేశాయిని పెళ్లి చేసుకుంది అమలాపాల్. 2024 జూన్‌లో వీరికి కొడుకు పుట్టాడు. సినిమాల విషయానికి వస్తే.. గతేడాది ఆడుజీవితం, లెవెల్ క్రాస్ సినిమాలతో సూపర్ హిట్లు అందుకుంది ఈ భామ.

# సూర్య 46 మొదలైంది



గత రెండు చిత్రాల ఫలితాలు నిరుత్సాహపరచడంతో అగ్ర నటుడు సూర్య ఇప్పుడు మంచి హిట్ కోసం నిరీక్షిస్తున్నారు. అభిమానులు కూడా ఆయన స్ట్రాంగ్ కమ్‌బ్యామ్ ఇస్తారని ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సూర్య46వ చిత్రం బుధవారం సెట్స్‌మీదకు వెళ్లింది. 'లక్కీ భాస్కర్' ఫేమ్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టిన సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. 'వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు' అంటూ ఆ ఫొటోకు క్యాప్షన్‌ను జత చేసింది. 'లక్కీ భాస్కర్' తరహాలోనే బలమైన భావోద్వేగాలు, హ్యూమన్ డ్రామా కలబోసిన కథాంశమిదని, వైవిధ్యానికి చిరునామాగా అభివర్ణించే సూర్య కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిపోతుందని మేకర్స్ తెలిపారు. ఇందులో మమితాబైజు నాయికగా నటిస్తుండగా, రాధికా శతర్‌కుమార్ కీలక పాత్రను పోషిస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చిత్రానికి కెమెరా: నిమిష్ రవి, సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఎడిటింగ్: నవీన్‌నూలి, ఆర్ట్: బంగ్లాన్, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, రచన-దర్శకత్వం: వెంకీ అట్లూరి.



# అల్లు వారబ్బాయిని పెళ్లెప్పుడు అని అడిగిన సుమ..



శ్రీ విష్ణు నటిస్తున్న తాజా చిత్రం సింగిల్. ఈ మూవీకి సంబంధిం చిన టీజర్ ఇటీవల విడుదల కాగా, ఇది భారీ అంచనాలు పెంచింది.అయితే తాజాగా సింగిల్ ప్రమోషన్స్ లో భాగంగా టాలీవుడ్ సింగిల్స్‌ని గెస్ట్‌లుగా పిలిచి ఫన్నీ ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో భాగంగా అల్లు శిరీష్‌ని యాంకర్ సుమ పెళ్లి ఎప్పుడు అని అడిగేసింది. మా అమ్మానాన్నలకంటే ఎక్కువగా మీరే అడుగుతున్నారు.. ఏమైనా సంబంధాలు చూస్తారా? అని సుమకి శిరీష్ కౌంటర్ వేశాడు. అంతేకాకుండా తనకి సింగిల్ లైఫ్ చాలా బాగుంది అని, పెళ్లి చేసుకోవద్దని చాలా మంది చెబుతున్నారని శిరీష్ అన్నాడు. తన తండ్రి అల్లు అరవింద్ కూడా పదేళ్ల నుండి పెళ్లి చేసుకోమని వెంటపడుతున్నాడట. అయితే పెళ్లి చేసుకోమని ఎంత అడిగిన శిరీష్ మాత్రం మూవీపై ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. పెళ్లి కంటే సింగిల్‌గా ఉంటేనే బాగుంటుందని అల్లు శిరీష్ అంటున్నాడు. మీ ఇంట్లోనే బెస్ట్ ఎగ్జాంపుల్ ఉంది.. బన్నీ పెళ్లి చేసుకుని హాయిగా ఉన్నాడు కదా అని సుమ అంటే.. నేను సింగిల్‌గా కూడా హ్యాపీగానే ఉన్నాను కదా అని రివర్స్ పంచ్ వేశాడు శిరీష్. దాంతో శిరీష్ ఇక తన నిర్ణయం మార్చుకునేలా కనిపించడం లేదంటూ హ్యాండ్సప్ అనేసింది సుమ. సారీ అరవింద్ గారు.. మీరు పదేళ్ల నుంచి చేయలేనేది నేను ఒక్క ఈవెంట్‌లో ఎలా చేయగలను అంటూ అక్కడినుండి వెళ్లిపోయింది సుమ. శిరీష్ ఇంకా సింగిల్ లైఫ్‌నే కోరుకుంటున్నాడని, అందుకే శిరీష్‌ను సింగిల్స్‌కు బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పేసింది సుమ.ఒకప్పుడు డిఫరెంట్ లుక్‌తో కనిపించే అల్లు శిరీష్ ఇప్పుడు వెరైటీ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. తన లుక్‌ను, హెయిర్ స్టైల్‌ను పూర్తిగా మార్చేశాడు.

# హారర్ చిత్రంతో హాలీవుడ్‌లోకి కంగనా రనౌత్ ఎంట్రీ

లాస్ ఏంజిల్స్ : హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది కంగనా రనౌత్ ఓ హారర్ ఫిల్మ్‌లో ఆమె నటిస్తోంది. బ్లెస్డ్ బీ ద ఈవిల్ చిత్రంలో కంగనా నటించనున్నది. తనూ వెడ్స్ మనూ, ఫ్యాషన్, క్వీన్, తలైవీ లాంటి చిత్రాల్లో నటించిన బాలీవుడ్ క్వీన్ ఇప్పుడు హాలీవుడ్‌లో తన పర్ఫార్మెన్స్ ఇవ్వనున్నది. స్కార్లెట్ రోజ స్టాలోన్‌తో కలిసి కంగనా ఆ చిత్రంలో తన పాత్రను పోషించనున్నది. యాక్షన్ హీరో సూపర్ స్టార్ సిల్వెస్టర్ స్టాలోన్ కుమార్తె స్కార్లెట్ రోజ్ స్టాలోన్.ఈ ఫిల్మ్‌లో టీన్ వోల్ఫ్ నటుడు టైలర్ పోసే కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనురాగ్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. స్క్రీన్ ప్లే గాథ తివారీ. ఈ చిత్రాన్ని ఇద్దరు కలిసి ప్రొడ్యూస్ చేయనున్నారు. హారర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఈ వేసవిలోనే షూటింగ్ ప్రారంభంకానున్నది. విదేశీ చిత్రాలపై 100 శాతం పన్ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఈ చిత్రాన్ని అమెరికాలనే షూట్ చేయనున్నారు.